www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

శనివారం | 24-5-2025 | సంపుటి: 17 | సంచిక: 2 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును

చీఫ్ ఎడిటర్ మాదగాని సుగ్రీవుడు, 9441284503


# అవును.. నేనే లేఖ రాసా





**కెసిఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి**

- అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న
- ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా
- అందరూ అనుకుంటున్నదే లేఖలో ప్రస్తావించా
- లేఖ లీక్ వెనుక కుట్ర ఉంది
- కేసీఆర్ నాయకత్వంలోనే ముందుకు వెళ్తాం
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

'కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. వారివల్ల పార్టీకి నష్టం జరుగుతోంది. నేను రెండు వారాల క్రితం మా పార్టీ నాయకుడికి లేఖ రాసిన మాట వాస్తవం. ఆ లేఖ బయటకు లీక్ కావడం బాధాకరం. కేసీఆర్ కుమార్తె రాసిన లేఖనే లీకైతే ఇక పార్టీలోని సామాన్యుల పరిస్థితేంటి? దీనిపై చర్చ జరగాలి'అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఆ పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె కేసీఆర్‌కు రాసిన లేఖ రెండురోజుల క్రితం బహిర్గతం కావడం రాష్ట్రంలో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ లేఖపై బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు మౌనంగా ఉన్నా.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రకరకాల వ్యాఖ్యానాలు చేశారు. లేఖ లీకవక ముందు కవిత తన కుమారుడి గ్రాడ్యుయేషన్ ఉత్సవం కోసం అమెరికా వెళ్లారు. శుక్రవారం రాత్రి తిరిగి వచ్చిన ఆమె.. శంషాబా ద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. పార్టీలో కింది నుంచి పైస్థాయి నాయకుల వరకు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలనే తాను రాసిన లేఖలో ప్రస్తావించినట్లు స్పష్టం చేశారు.



# ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అందరినీ కలుపుకుని పోతా

- రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా
- కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్
- వారికి పరిహారం న్యాయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**సంగారెడ్డి:** ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ,

మిగతా 2లో



# సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ బ్యాగ్‌మ్యాన్

- ఈడీ చార్జ్‌షీట్‌తో ఆయన బండారం బయట పడింది
- ప్రజల దృష్టి మళ్లించేందుకు రోజుకో కొత్త నాటకం
- ఏడాదిన్నరలో రూ.వేల కోట్లకు చేరిన సీఎం అవినీతి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ

**హైదరాబాద్:** నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,-పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం

మిగతా 2లో

# కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

- కాంగ్రెస్ వదిలిన బాణం అంటూ బండి సెటైర్స్
- కవిత లేఖ డ్రామా వెనక రేవంత్ : రఘునందన రావు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు

మిగతా 2లో





# తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

- పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం
- కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా
- తప్పు చేయకుంటే విచారణ కురావాలి
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే

మిగతా 2లో

# వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

- లేఖను సృష్టించాల్సిన పని రేవంత్‌కు ఎందుకు?
- బిఆర్ఎస్ డ్రామాలో భాగమే కవిత లేఖ: కోమటిరెడ్డి



హైదరాబాద్: ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ- చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా

మిగతా 2లో

# కవిత లేఖపై స్పందించాల్సిన అవసరం లేదు

- డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని
- కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి

హైదరాబాద్: కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు. ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో

మిగతా 2లో



# అవును.. నేనే లేఖ రాసా



**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ–. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికినట్టయ్యిందన్నారు. ‘నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు– తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు–న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

**కుట్రలు, కుతంత్రాలు**

పార్టీలో కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయని ఈ మధ్య తాను చెప్పిన విషయం లేఖ బహిర్గతం ద్వారా మరోసారి స్పష్టమైందని కవిత అన్నారు. గతంలో కూడా లేఖ ద్వారా తన అభిప్రాయాలను కేసీఆర్‌కు చెప్పినట్లు వెల్లడించారు. ‘నేను నా కుమారుడి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి వెళ్లిన తరువాతే నా లేఖ లీకైనట్లు హంగామా జరిగింది. పార్టీలో ఏం జరుగుతుందో ఇప్పుడు అందరం ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్నవారు అనుకుంటున్న విషయాలు, దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటున్న విషయాలే లేఖలో చెప్పాను. ఇందులో నాకు వ్యక్తిగత ఎజెండా ఏమీలేదు. వ్యక్తిగతంగా నాకు ఎవరిపై ద్వేషం లేదు, ఎవరిపై ప్రేమ లేదు. మా పార్టీ అధినేతకు రాసిన లేఖ బహిర్గతమైందంటే, దాని వెనుక ఎవరున్నారో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. కేసీఆర్ దేవుడు.. కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి. వారి వల్లే నష్టం జరుగుతోంది. లేఖ బహిర్గతం కావడంతో కాంగ్రెస్, బీజేపీలు కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు సంబరపడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఆగమైనట్లు ఆ పార్టీల నాయకులు మాట్లాడుతున్నారు. మా నాయకుడు కేసీఆరే.. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ బాగుపడుతుంది. పార్టీ కూడా ముందుకెళ్తుంది. పార్టీలో చిన్నచిన్న లోపాలపై చర్చించుకొని సవరించుకొని కోవర్టులను పక్కకు జరుపుకొని ముందుకెళ్తే పార్టీ పది కాలాల పాటు చల్లగా ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీలు విఫలమయ్యాయి. వారు రాష్ట్రానికి చేసిందేమీ లేదు. వాటికి కేసీఆర్ నాయకత్వమే ప్రత్యామ్నాయం’అని కవిత స్పష్టంచేశారు.

**కనిపించని గులాబీ జెండాలు**

శంషాబాద్ విమానాశ్రయంలో కవితకు స్వాగతం పలకడానికి బీఆర్ఎస్ శ్రేణులు, నేతలు ఎవరూ రాలేదు. కవితక్క జిందాబాద్.. సామాజిక తెలంగాణ కోసం పోరాడిన కవితక్క అన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ బీసీ సంఘాల నాయకులు ఆమెకు స్వాగతం పలికారు. కవిత టీం పేరుతో వచ్చినవారు ప్రదర్శించిన ప్లకార్డులలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫొటోలు కానీ, కేటీఆర్ లేదా హరీశ్‌రావు ఫొటోలు కానీ కనిపించకపోవడం గమనార్హం. జాగృతి ఆధ్వర్యంలో వచ్చిన కొందరు మాత్రం కవితతోపాటు కేసీఆర్ ఫొటోలు ఉన్న ప్లకార్డులు పట్టుకొని కవిత జిందాబాద్.. కేసీఆర్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. అయితే, ఏ ఒక్కరూ బీఆర్ఎస్ కండువాలు ధరించకపోవటం గమనార్హం. కొందరు అభిమానులు కవితను చూసి సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేశారు.

## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారును ఢీకొన్న లారీ: ఆరుగురు దుర్మరణం

**ఒంగోలు:** ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు– వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు– చేసుకుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు– పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మరణించారని చెప్పారు.

## సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ బ్యాగ్‌మ్యాన్

మొదటి పేజీ తరువాయి



చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు–న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ–టె–న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు. 30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు–కుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ–చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అందరినీ కలుపుకుని పోతా

మొదటి పేజీ తరువాయి



కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ–శ్వరులను చేసేందుకు కంకణం కట్టు–కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు–కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు–వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు–న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఐఐఊర, ఇఊర, కఔః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్**

జహీరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జహీరాబాద్‌లో పర్యటించిన సీఎం.. హుగ్గెల్లి జంక్షన్‌లో బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. మాచునూరులో కేంద్రీయ విద్యాలయం భవనాన్ని కూడా ప్రారంభించారు. అనంతరం పస్తాపూర్ చేరుకున్న సీఎం.. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణంలో రూ.494.67 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

## మొదటి పేజీ తరువాయి

### కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

మంత్రులు స్పందించారు. తాజాగా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ– ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు. అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు– అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు– కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

### వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు– బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

### తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు– వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు– నామమాత్రంగా పెరిగింది. కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

### కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమీ కప్పుకుని పడుకుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరుని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు... ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న.

ప్రజాజ్వాల
3
శనివారం 24 మే 2025

# సంపాదకీయం

## న్యూ ఇండియాలో న్యాయం నిష్పాక్షికమేనా

హిందుత్వ రాజకీయ ప్రాబల్యం పెరిగిపోతున్న ఈ రోజుల్లో ఒక భారతీయ ముస్లింగా ఉండడం అంటే ఏమిటి? ఈ విషయమై ఆలోచనాపరుల భిన్నాభిప్రాయాలతో కూడిన 'మై నేమ్ ఈజ్ రహీమ్ ఖాన్' అనే వీడియో బ్లాగ్‌ను కొద్ది వారాల క్రితం ప్రసారం చేశాను. వెన్వెంటనే కరడుగట్టిన మితవాద హిందువులు ... హిందుత్వ రాజకీయ ప్రాబల్యం పెరిగిపోతున్న ఈ రోజుల్లో ఒక భారతీయ ముస్లింగా ఉండడం అంటే ఏమిటి? ఈ విషయమై ఆలోచనాపరుల భిన్నాభిప్రాయాలతో కూడిన 'మై నేమ్ ఈజ్ రహీమ్ ఖాన్' అనే వీడియో బ్లాగ్‌ను కొద్ది వారాల క్రితం ప్రసారం చేశాను. వెన్వెంటనే కరడుగట్టిన మితవాద హిందువులు నన్ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శనాస్త్రాలను సంధించారు. ఇస్లామిక్ తీవ్రవాదం పెచ్చరిల్లిపోతున్న తరుణంలో ఆ నిజమైన సమస్యతో తలపడడాన్ని తప్పించుకునేందుకే ముస్లింలను 'బాధితులు'గా చిత్రీకరిస్తున్నానని ఆక్షేపించారు. ఇప్పుడు వెనుతిరిగి పర్యాలోచించుకుంటే ఆ బ్లాగ్ శీర్షిక తప్పుగా పెట్టానని అనిపిస్తుంది. నేను ఆ వీడియో బ్లాగ్‌కు 'మై నేమ్ ఈజ్ అలీఖాన్ మహమూదాబాద్' అని పేరు పెట్టి ఉండవల్సింది.

భారత్, పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ఇరువురు మహిళా సైనికాధికారుల కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియా సమావేశం గురించి తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన అశోకా యూనివర్శిటీ పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్‌ను ఇటీవల అరెస్ట్ చేశారు. అధికార రాజకీయ వ్యవస్థ ఎంత దారుణంగా వ్యవహరిస్తుందీ ఆ అరెస్ట్ ఉదంతం వెల్లడించింది. కల్నల్ సోఫియా ఖురేషీని టీవీ యాంకర్లు, వ్యాఖ్యాతలు ఘనంగా ప్రశంసించడాన్ని ప్రశ్నిస్తూ ఆపరేషన్ సిందూర్‌పై తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించడమే ప్రొఫెసర్ అలీఖాన్ చేసిన 'నేరం'! తన సోషల్ మీడియా పోస్ట్‌లో ఆయన ఇలా అన్నారు: 'కల్నల్ సోఫియా ఖురేషిని టీవీ వ్యాఖ్యాతలు ప్రశంసిస్తుండడం చూసి నాకు చాలా సంతోషంగా ఉంది. మరి వీరంతా మూకల హింసాకాండ, అకారణ బుల్డోజింగ్ బాధితులు, ఇంకా బీజేపీ ద్వేషపూరిత ప్రచార బాధితుల పక్షాన కూడా గళమెత్తితే వారికీ భారతీయ పౌరుల్లా రక్షణ లభిస్తుంది. ఇద్దరు మహిళా సైనికాధికారుల ద్వారా సమాచారం ఇవ్వడం ప్రశంసనీయమే. అయితే ఆ సమాచార వెల్లడి విధానం వాస్తవికంగా ఉండాలి. లేదంటే అది నయవంచనే అవుతుంది. తన లౌకికవాద నిబద్ధతను ఆ మహిళా సైనికాధికారుల ద్వారా చూపేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే క్షేత్ర స్థాయిలో సాధారణ ముస్లింలు దానికి భిన్నమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు'.

మోదీ ప్రభుత్వాన్ని అలీఖాన్ తీవ్రంగా విమర్శించారు, సందేహం లేదు. అయితే మోదీ సర్కార్ భావిస్తున్నట్టుగా ఆ వ్యాఖ్యల్లో భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతలకు అపాయం కలిగించేది ఏముంది? ఆ మాటకొస్తే మత విద్వేషాన్ని రెచ్చగొట్టేదీ ఏముంది? మహిళా సైనికాధికారుల గౌరవానికి భంగం కలిగించేది ఏముంది? ఎంతగా రెచ్చగొట్టేది అయినా ప్రభుత్వంపై చేసిన విమర్శను 'నేరపూరిత చర్య'గా ఎప్పటి నుంచి పరిగణిస్తున్నారు? అందునా బీజేపీ యువ మోర్చా కార్యకర్త అయిన ఒక గ్రామ సర్పంచ్ ఫిర్యాదు లేదా హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ పంపిన నోటీస్ ఆధారంగా అరెస్ట్ చేయడం న్యాయబద్ధమేనా?
మహిళా సైనికాధికారుల గౌరవానికి భంగం కలిగించే విషయాలు అలీఖాన్ సోషల్ మీడియా పోస్టులో ఏమున్నాయని ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు రేణు భాటియా సరైన సమాధానమివ్వలేకపోయారు.. చాలా 'సర్కారీ' సంస్థల మాదిరిగానే హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ సైతం శీఘ్రగతిన అలీఖాన్‌కు వ్యతిరేకంగా అనాలోచిత నిర్ణయం తీసుకున్నది. 'అధికారిక' ఆదేశాల మేరకు అలీఖాన్‌కు సమన్లు జారీ చేసింది. లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని కూడా డిమాండ్ చేసింది. ఈ న్యాయసమ్మతం కాని వ్యవహారంలో పోలీసులూ భాగస్వాములు అయ్యారు. ఒక పౌరుని ప్రాథమిక హక్కులను కాలరాచివేస్తున్నామనే ఆలోచన లేకుండా, యుక్తమైన ప్రక్రియను అనుసరించకుండా అలీఖాన్‌ను అరెస్ట్ చేశారు.ప్రొఫెసర్ అలీఖాన్ కేసు అనేక ఇబ్బందికరమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది. మొదటిది వాక్ స్వాతంత్ర్యాన్ని, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను అరికట్టేందుకు నిస్సిగ్గుగా అధికార దుర్వినియోగం జరిగింది. ఈ విషయంలో అలీఖాన్‌దే ఏకైక కేసుకాదు. కేంద్రంలో గానీ, రాష్ట్రాలలోగానీ పార్టీలకు అతీతంగా ప్రతి ప్రభుత్వమూ తన అధికారాలు, పోలీస్ వ్యవస్థపై నియంత్రణను తన విధానాలతో విభేధించేవారి గొంతులను నొక్కివేసేందుకు నిస్సంకోచంగా ఉపయోగించుకుంటోంది. రాష్ట్రాలలో చోటుచేసుకున్న అలాంటి అనుచిత చర్యలు కొన్నిటిని గుర్తు చేస్తాను. 2022లో ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్‌ను అవహేళన చేసిన సోషల్ మీడియా పోస్ట్ నొకదాన్ని షేర్ చేసినందుకు మరాఠీ నటుడు కేటకి చితాలెను అరెస్ట్ చేశారు. తమిళనాడు అధికార పక్షాన్ని విమర్శించే యూ ట్యూబర్ సవుక్కు శంకర్ గృహంలోకి ఒక గుంపు చొరబడి చెత్త, అశుద్ధ పదార్థాలను కుప్పపోయడంపై డీఎంకే ప్రభుత్వం మౌనం వహించింది. మమతా బెనర్జీని పరిహసించిన ఒక కార్టూన్ విషయమై కోల్‌కతా ప్రొఫెసర్ ఒకరిని అరెస్ట్ చేశారు. 'మీకు వాక్ స్వాతంత్ర్యం ఉన్నది.

-ఎడిటర్

## ఘోర ప్రమాదం.. 4 మృతి..17 మందికి గాయాలు..



చైనాలో ఘోర ప్రమాదం జరిగింది. గుయిజౌ ప్రావిన్స్‌లోని ఒక గ్రామీణ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో నలుగురు మృతి చెందారు. అంతేకాకుండా, మరో 17 మంది శిథిలాల కింద పడి గాయపడ్డారు.
చైనాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గుయిజౌ ప్రావిన్స్‌లోని ఒక గ్రామీణ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో అక్కడికక్కడే నలుగురు మృతి చెందారు. అంతేకాకుండా, మరో 17 మంది శిథిలాల కింద పడి గాయపడినట్లు తెలుస్తోంది. వెంటనే సమాచారం అందుకున్న అధికారులు రంగంలోకి దిగారు. వారిని రక్షించడానికి రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం హుటాహుటినా ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఇదిలా ఉంటే, చైనాలోని టిబెట్ ప్రాంతంలో కూడా భూకంపం సంభవించింది. టిబెట్‌లో ఉదయం 9:27 గంటలకు భూమి కంపించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదు అయిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ సమాచారం ఇచ్చింది.

## బంగ్లాదేశ్‌లో మళ్లీ సంక్షోభం.. మహమ్మద్ యూనస్ రాజీనామా..!




తాత్కాలిక ప్రభుత్వ అధినేత యూనస్, ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో మొదట్లో వీరిద్దరు మిత్రులుగానే ఉన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మమద్ యూనస్ తన పదవికి రాజీనామా చేస్తారనే చర్చ సాగుతోంది. దేశంలో తాజాగా రాజకీయ అస్థిర పరిస్థితుల నెలకున్నాయి. అలాంటి వేళ.. ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం రావడంతో విఫలమవ్వడం వల్లే ఆయన ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చని స్థానిక మీడియా తన కథనంలో వెల్లడించింది. ఈ అంశంపై నేషనల్ సిటిజన్ పార్టీ నాయకుడు నిద్ ఇస్లాం స్పందించారు. గురువారం ఉదయం నుంచి మహ్మమద్ యూనస్ రాజీనామా చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయనతో కలిసి మాట్లాడినట్లు చెప్పారు. రాజీనామా అంశంపై ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొనసాగేలేనని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు. గత రెండు రోజులుగా యూనస్ ప్రభుత్వం పలు సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. వాటిలో ఏకీకృత మిలటరీ దళాలు అంశం ఒకటి అని వివరించారు. గతేడాది దేశంలో విద్యార్థుల తిరుగుబాటులో ఇవి కీలక భూమిక పోషించాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే దేశ భద్రత దృష్ట్యా కొనసాగాలని తాను కోరానని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.మరోవైపు తాత్కాలిక ప్రభుత్వ అధినేత యూనస్, ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో మొదట్లో వీరిద్దరు మిత్రులుగానే ఉన్నారు. కానీ ఎన్నికల నిర్వహణ, సైనిక జోక్యం, యూనస్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాల కారణంగా ఇద్దరి మధ్య బాగా దూరం పెరిగినట్లు తెలుస్తోంది.గతేడాది ఆగస్టులో విద్యార్థి నిరసనల కారణంగా ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. అనంతరం జరిగిన చర్చల్లో రిజర్వేషన్లలో సంస్కరణలు చేపడతామని.. అలాగే త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామన్న హామీ ఇవ్వడం ద్వారా మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. దీంతో యూనస్‌కు ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మద్దతు సైతం తెలిపారు. కానీ బాధ్యతలు చేపట్టిన తర్వాత యూనస్.. గతంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టడంతో వీరి మధ్య దూరం పెరిగినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇస్లామిస్ట్ నాయకులతోపాటు, బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుదారులను జైలు నుంచి విడుదల చేయడంలో యూనస్ కీలకంగా వ్యవహరించారు. ఈ అంశం ఆర్మీ చీఫ్‌ను తీవ్ర కలవరపాటుకు గురి చేసిందని తెలుస్తోంది. దీంతో యూనస్‌తో ఆయన అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని సమాచారం.గతేడాది బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లు సంస్కరించాలంటూ దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనకు పిలుపు నిచ్చారు. ఈ ఆందోళనకు ప్రజలు సైతం మద్దతు తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభమైనాయి.
ఆ క్రమంలో అధికార పార్టీ వర్గాలకు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణల్లో దాదాపు వంద మంది పౌరులతోపాటు పలువురు పోలీసులు సైతం మరణించారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఆ కొద్ది రోజులకే మళ్లీ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా డిమాండ్ చేస్తూ.. ఆందోళనలు మొదలయ్యాయి. ఇవి ఉద్రిక్తంగా మారడంతో.. ప్రధాన మంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. అనంతరం సైనిక రక్షణతో ఆమె భారత్‌కు చేరుకున్నారు. నాటి నుంచి ఆమె భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే.




ట్రంప్ ప్రభుత్వం హర్వర్డ్ విశ్వవిద్యాలయం విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో విదేశీ విద్యార్థులను చేర్చుకోవడానికి హార్వర్డ్ యూనివర్సిటీకి అనుమతి రద్దు చేసింది. ఈ కారణంగా అక్కడే చదువుతున్న భారత విద్యార్థులు సహా ఇతర విదేశీ విద్యార్థులపై కూడా ప్రభావం పడుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త కొత్త నిర్ణయాలు తీసుకుంటూ చర్చనీయాంశంగా మారుతున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయమైన హార్వర్డ్‌పై తన వైఖరిని మరింత కఠినతరం చేశారు. ఎలాగంటే ఈ విశ్వవిద్యాలయానికి విదేశీ విద్యార్థులను అనుమతించే హక్కును ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో వేలాది విదేశీ విద్యార్థులు ముఖ్యంగా భారతదేశం నుంచి వచ్చిన వందలాది మంది విద్యార్థులు అనిశ్చితిలో పడిపోయారు. ఈ విద్యార్థులు ఇప్పుడు రెండు దారుల్లో ఒకటి ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో విశ్వవిద్యాలయానికి బదిలీ కావడం లేదా అమెరికాలో తమ చట్టపరమైన స్థితిని కోల్పోవడం వంటివి ఉన్నాయి. హార్వర్డ్ విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్ ప్రకారం ప్రతి సంవత్సరం 500 నుంచి 800 మంది భారతీయ విద్యార్థులు, స్కాలర్లు ఈ విశ్వవిద్యాలయంలో భాగమవుతారు. ప్రస్తుతం, 788 మంది భారతీయ విద్యార్థులు హార్వర్డ్‌లో చదువుతున్నారు. ఈ విశ్వవిద్యాలయంలో మొత్తం 6,800 మంది విదేశీ విద్యార్థులు ఉన్నారు. వీరిలో అత్యధికంగా గ్రాడ్యుయేట్ చేస్తున్నారు. ఈ నిర్ణయం వారి విద్యా జీవితంపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఎందుకంటే వారు ఇప్పుడు తమ తదుపరి దశల గురించి ఆలోచించాల్సిన అవసరం ఏర్పడింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం తమ విదేశీ విద్యార్థుల రికార్డులను సమర్పించడానికి నిరాకరించినట్లు తెలిపింది. ఈ చర్యను చట్టవిరుద్ధమని, తమ పరిశోధనా లక్ష్యాలను దెబ్బతీస్తుందని హార్వర్డ్ వెల్లడించింది. ఈ వివాదం హార్వర్డ్‌కు మాత్రమే కాకుండా, అమెరికాలోని ఉన్నత విద్యా వ్యవస్థకు కూడా ఒక సవాలుగా మారిందని చెప్పవచ్చు. మరోవైపు హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ ఒక లేఖలో, హార్వర్డ్ యూనివర్సిటీ "యూదు విద్యార్థులకు వ్యతిరేకమైన అసురక్షిత క్యాంపస్ వాతావరణాన్ని సృష్టిస్తోందన్నారు. ప్రో-హమాస్ సానుభూతిని ప్రోత్సహిస్తోందని, జాతివివక్షతో కూడిన డైవర్సిటీ, ఈక్విటీ, ఇంక్లూజన్ విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. అమెరికా ప్రభుత్వానికి దేశంలోకి ఎవరు ప్రవేశించాలనే విషయంపై అధికారం ఉంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ అండ్ విజిటర్ ప్రోగ్రామ్ భాగమైన కళాశాలలను పర్యవేక్షిస్తుంది. ఈ ప్రోగ్రామ్ ద్వారా విశ్వవిద్యాలయాలు విదేశీ విద్యార్థులకు అడ్మిషన్ డాక్యుమెంటేషన్ జారీ చేసే అధికారం కలిగి ఉంటాయి. ఆ తర్వాత విద్యార్థులు అమెరికాలో చదువుకోవడానికి వీసా కోసం దరఖాస్తు చేస్తారు. గత గురువారం, హార్వర్డ్‌ను ఈ ప్రోగ్రామ్ నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సెమిస్టర్‌లో తమ డిగ్రీలను పూర్తి చేసిన విద్యార్థులు గ్రాడ్యుయేట్ కావడానికి అనుమతించబడతారు. నోయెమ్ లేఖ ప్రకారం, ఈ మార్పులు 2025-2026 విద్యా సంవత్సరం నుంచి అమలులోకి వస్తాయి. అయితే, ఇంకా తమ డిగ్రీలను పూర్తి చేయని విద్యార్థులు మరో విశ్వవిద్యాలయానికి బదిలీ కావాలి. లేకపోతే వారు అమెరికాలో చట్టపరమైన అనుమతిని కోల్పోతారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే లేదా కోర్టు జోక్యం చేసుకోకపోతే, కొత్త విద్యార్థులు హార్వర్డ్‌లో చేరలేరు.

## నివాసాలపై కూలిన విమానం..



అమెరికాలోని శాన్ డియాగో పరిధిలో గురువారం వేకువజాము సెస్నా 550 అనే విమానం కూలిపోయింది. ఈ ఘటనలో సుమారు విమానంలోని ముగ్గురు సిబ్బంది మరణించినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు..అమెరికాలోని శాన్ డియాగో పరిధిలో గురువారం వేకువజాము సెస్నా 550 అనే విమానం కూలిపోయింది. ఈ ఘటనలో సుమారు విమానంలోని ముగ్గురు సిబ్బంది మరణించినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో సుమారు 10 ఇళ్లు ధ్వంసమయ్యాయి. అదేవిధంగా పలు వాహనాలు కాలిపోయాయి. ఈ ఘటన జరిగిన ప్రాంతంలో ఎంత మంది ఉన్నారు, ఎంత మంది గాయపడ్డారు.. అనే వివరాలు తెలియాల్సి ఉంది.న్యూయార్క్ టెటెరో ఎయిర్‌పోర్టు నుంచి బుధవారం రాత్రి టేకాఫ్ అయిన ఈ విమానం కన్సాస్ రాష్ట్రం విచిటాలోని కల్నల్ జేమ్స్ జబరా ఎయిర్‌పోర్టులో కాసేపు ఆగింది. అక్కడి నుంచి టేకాఫ్ తీసుకున్న ఈ విమానం శాన్ డియాగోలోని మాంట్‌గోమెరీ%-%గిబ్స్ ఎగ్జిక్యూటివ్ ఎయిర్‌పోర్టులో దిగాల్సి ఉంది. ఎయిర్‌పోర్టు మూడు మైళ్ల దూరంలో ఉండనగా విమానం ప్రమాదానికి గురైందని చెప్పారు. అయితే ప్రమాదానికి ముందు పైలట్ నుంచి ఎలాంటి ప్రమాద సంకేతాలు రాలేదని తెలుస్తోంది. అయితే ఆ సమయంలో దట్టంగా మంచు కురుస్తోందని, ఈ క్రమంలో కరెంట్ తీగలను తాగడం వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.ప్రమాదం జరిగిన ప్రాంతంలో సైనిక గృహాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఇటీవల ఇలాంటి ప్రమాదాలు రెండు జరిగాయి. జనవరిలో వాషింగ్టన్ మీదుగా వెళ్తున్న ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీకొన్నాయి. అలాగే ఈ నెలలో లాస్ ఏంజిల్స్‌కు వాయువ్యంగా ఉన్న నివాస ప్రాంతంలో చిన్న విమానం కూలిపోవడంతో ఇద్దరు మరణించారు.

## కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భగవద్గీత శ్లోకంతో మెరిసిన ఐశ్వర్య..



ఫ్రాన్స్‌లో ప్రతిష్ఠాత్మక 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 సెలబ్రేషన్స్ ఘనంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో అందాల తార ఐశ్వర్య రాయ్ మరోసారి భారత అందాన్ని చాటిచెప్పారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025లో అందాల తార ఐశ్వర్య రాయ్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. మొదటి రోజున రెడ్ కార్పెట్‌పై చీరలో తళుక్కుమన్నారు. తెల్లటి చీరలో, నుదుట సిందూర్‌తో ఆమె అందరినీ ఆకట్టుకుంది. ఇండియా సత్తాను ప్రపంచానికి చాటిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచానికి గుర్తుచేసింది. భారత సంప్రదాయాలకు, సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య నిలిచింది. మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా కనిపించిన ఐశ్వర్య.. రెండోవ రోజు రాయల్ లుక్‌లో కనిపించారు. అయితే, మోడ్రన్ డ్రెస్ ధరించినప్పటికీ ఆమె భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ఫొటోలు షేర్ చేస్తూ తెలిపారు. ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉందని, ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకం ఉందని, చేతితో ఆ శ్లోకాన్ని సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారని తెలిపారు.

## ఘనంగా రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈఓ యోబు జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ప్రజాజ్వాల:**
రాందేవ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు గురువారం ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్ట్ ఉద్యమ కారుడు విద్యా వెంకట్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, రామారావు, సముద్రాల కిరణ్, రాకేష్, స్థానిక రాజకీయ నాయకులు మేకల మైఖేల్ తదితరులు కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ప్రకటన

**మేడ్చల్, ప్రజాజ్వాల:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లిలో గల మహిళా డిగ్రీ కాలేజీలో ఈనెల 25న గ్రామ పాలన అధికారి పరీక్ష నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 52 మంది అర్హులైన ఆప్షన్ ఇచ్చిన విఆర్ఓలు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు, పరీక్ష ఉదయం 10:30 నుండి 1:30 వరకు జరుగుతుందని కలెక్టరు వివరించారు. పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 9.30 గంటల నుండి 10.00 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారనే విషయాన్ని అభ్యర్థులు గమనించి, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చెరుకోవాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 733 720 99 0 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరని కలెక్టర్ సూచించారు.

## నూతన నాయకత్వం పార్టీని మరింత బలోపేతం చేయాలి

### –సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసఫ్



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
సిపిఐ కుత్బుల్లాపూర్ మండల 4వ మహాసభలో శుక్రవారం నూతన నాయకత్వంను ఎన్నుకున్నారు. మండల నూతన కార్యదర్శిగా స్వామి, సహాయ కార్యదర్శులుగా హరినాథ రావు, రాములు కోశాధికారిగా సదానంద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా వారిని ఉద్దేశించి యూసఫ్ మాట్లాడుతూ సిపిఐ నిబంధనల ప్రకారం ఆనవాయితీగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలు నిర్వహించుకుంటామని, అందులో పార్టీ నాయకత్వం కార్యక్రమాలను, ప్రజా సమస్యలను చర్చించుకొని రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతం కోసం నిర్వహించాల్సిన పోరాటాలను రూపాకల్పనా చేసుకొని పోరాటం చేయాలని అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్య కోసం పనిచేస్తే పార్టీ బలోపేతం అవుతుందని కావున నూతన నాయకత్వం పార్టీ బలోపేతం కోసం మరింతగా పోరాటం చేయాలని కోరారు.

## ఎస్పిఆర్ కిడ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సింహపురి కాలనీ బౌరంపేట్ వాసులు డాక్టర్ సరిగారి ఎల్లా రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎస్పిఆర్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, అల్లేటి శ్రీనివాస్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీరెడ్డి



**మహబూబాబాద్ జిల్లా, ప్రజాజ్వాల:**
పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూర్ మండలంలోని ఆయా ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన వివాహ మహోత్సవాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలోని ఆయా మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూర్ టూ బెంగళూరు టూరు

### –10లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
### –బెస్ట్ స్టూడెంట్స్ తో కలిసి బీ టు బీ విమాన ప్రయాణం
### –బెంగళూరు విశ్వేశ్వరయ్య విజ్ఞాన కేంద్ర సందర్శన
### –జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ సతీమణీ సుశీల ఔదార్యం






**హైదరాబాద్, ప్రజాజ్వాల:**
జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న గడ్డం మల్లేష్, వారి సతీమణి సుశీల (కెమిస్ట్రీ లెక్చరర్) సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. అందులో భాగంగా వారు ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను ప్రోత్సహిస్తూ బిటుబి కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి 10పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన ఆరుగురు విద్యార్థులు జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ నుండి ఇద్దరు, జెడ్పిహెచ్ఎస్ బాలికలు బిక్నూర్ నుండి ఇద్దరు, జెడ్పిహెచ్ఎస్ జంగంపల్లి నుండి ఇద్దరు విద్యార్థులని ఎంపిక చేసి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మల్లేష్ సతీమణి సుశీల కెమిస్ట్రీ లెక్చరర్ కలిసి భిక్కనూర్ నుండి బెంగళూరు వరకు బీ టు బీ అనే ప్రోగ్రాం ద్వారా విమాన ప్రయాణం ద్వారా బెంగుళూరు తీసుకెళ్లి అక్కడ విశ్వేశ్వరయ్య విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. అలాగే బెంగళూరులో ఉన్న వివిధ ముఖ్యమైన ప్రదేశాల్ని వారికి చూపించడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలో చదివినటువంటి సుశీల, మల్లేష్ ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడడంతో ఎక్కడి నుండి వచ్చామో ఆ మూలాలను మర్చిపోవద్దు అనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మండల టాపర్స్ స్కూల్ టాపర్స్ మొత్తం ఆరుగురిని ఎంపిక చేయగా అందులో ఐదుగురు బాలికలు ఉండడం గమనార్హం.
వారి పేర్లు సహస్ర, స్పందన, వంశిక, సహస్ర, నౌసేన్ అలాగే మహేష్ వీరు ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులుగా జాబితాలో ముందు వరుసలో ఉన్నారు. గడ్డం మల్లేష్ గత ఐదు సంవత్సరాలుగా క్రైమ్ ఫ్రీ ఇండియా అనే ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజల్లో అనేక రకాలైనటువంటి సైబర్ నేరలపై అవగాహన కల్పిస్తూ ఎలాంటి మెలకువలు పాటించలో తెలియజేస్తూ సమాజ సేవలో ముందు ఉంటూ వస్తున్నారు. ఆ సమాజ సేవకు కొనసాగింపుగా ఈ సంవత్సరం ఈ రకమైన కార్యక్రమం ద్వారా ముందుకు రావడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## బహదూర్ పల్లిలో ఘనంగా “పిస్తా హౌజ్” ప్రారంభం

### పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్






**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన “పిస్తా హౌజ్” శాఖను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సరికొత్త నూతన రుచులను వినియోగదారులకు అందజేస్తూ అందరి మన్నలను అందుకున్న “పిస్తా హౌజ్” రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పద్మా రావు, మాజీ కౌన్సిలర్లు అల్లుగారి సత్యనారాయణ, భరత్, మహేందర్ యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సీనియర్ నాయకులు బాల్ రాజ్ యాదవ్, సగ్గిడి పద్మా రావు, సగ్గిడి శ్రీనివాస్, క్రిష్ణా యాదవ్, దేవేందర్ యాదవ్, రఘునాథ్, వెంకటేష్ గౌడ్, లింగాల శ్రీకాంత్ యాదవ్, శివ యాదవ్, మైసిగారి వెంకటేష్, సగ్గిడి నర్సింగ్ రావు, మైసిగారి వెంకట్ రావు, రాజేష్ వారాల రాము, అల్లుగారి శ్రీను,మల్లేష్, నర్సింగ్ రావు, ఓం శ్రీకాంత్, మధు యాదవ్, ద్వారక్ నైకోటి, నాయకోటి నర్సింగ్ రావు, కమ్మరి చందు, చారి, జహంగీర్, దుర్గా ప్రసాద్ యాదవ్, నిర్వాహకులు ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి వేడుకగా యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్

### –ఉత్సాహంగా గూడూరు జడ్పిహెచ్ఎస్ లో విద్యార్థులు
### –నూతన విషయాలెన్నో తెలుసుకుంటున్న విద్యార్థులు
### –ఉత్సాహంగా కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్
### –ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రుల హర్షం









**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
తెలంగాణ ప్రభుత్వం వేసవిలో విద్యార్థులు సమయం వ్యర్థం చేసుకోకుండా తగిన నైపుణ్యాలు నేర్చుకునేందుకు తొలిసారి చేపట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ఎంతగానో దోహదపడుతుందని గూడూరు జెడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపల్ ఐ శైలజ పేర్కొన్నారు. శుక్రవారం వారు ఒక ప్రకటనలో సమ్మర్ క్యాంప్ గురించి ప్రస్తావిస్తూ.. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ద్వారా పిల్లలు అనేక విషయాలలో నైపుణ్యాలను తెలుసుకోవడం జరుగుతుందని, ఈ నెల 8న ప్రారంభమైన సమ్మర్ క్యాంప్ ను గూడూరు గ్రామంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంప్ ను పర్యవేక్షకులుగా వ్యవహరించిన సీనియర్ మ్యాథ్స్ టీచర్ టి నిర్మల మాట్లాడుతూ.. ఈ నెల 8 నుంచి జడ్పిహెచ్ఎస్ గూడూరు పాఠశాలలో వివిధ రకాలైన కరాటే కుంపు, మెడిటేషన్, యోగా, డ్యాన్స్, చిత్రలేఖనం, ఆటపాటలతో నలుగురు ప్రత్యేక నిపుణుల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం తరపున స్నాక్స్ ఏర్పాటు చేసి విద్యార్థులు వేసవి సెలవులను ఉత్సాహంగా గడిపేవిధంగా సమ్మర్ క్యాంప్ ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. పిల్లలో దాగి ఉన్న నైపుణ్యాలను ప్రొత్సహిస్తూ వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ఈ సమ్మర్ క్యాంప్ తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంస్ట్రక్టర్లు అలేఖ్య, శ్రీకాంత్, నాగరాజు, పర్శరాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి అనుగ్రహంతో

### ప్రజలంతా సంతోషంగా ఉండాలి –ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆకాంక్షించారు. శుక్రవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని డాలర్ మెడోస్ నందు గల శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి, సునీల్ కుమార్, అనంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్, నరసింహ శర్మ, రామకృష్ణ, లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ తరహాలో రేవంత్ పాలన

**-కాంగ్రెస్ హయాంలో వేగంగా ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి, -నీలం మధు ముదిరాజ్..**

**-మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి జహీరాబాద్ పర్యటనకు హాజరు..**

**-హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన నీలం మధు**

**-బస్వేశ్వర విగ్రహం,కేంద్రీయ విద్యాలయం,బహిరంగ సభలకు హాజరైన నీలం..**









**పటాన్ చెరు, ప్రజాజ్వాల:**
మెదక్ పార్లమెంట్ సభ్యురాలిగా పనిచేసిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రగతిని మరింత ముందుకు తీసుకొని వెళుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ఆ య కార్యక్రమాలలో మంత్రులు దామోదర రాజనరసింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి,లక్ష్మికాంత్ రావు, మదన్ మోహన్ రావు,మాణిక్ రావు, టీజిఐఐసి చైర్మన్ నిర్మలా రెడ్డి,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, స్థానిక ఇంచార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. జహీరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన బసవేశ్వర విగ్రహంతో పాటు కేంద్రీయ విద్యాలయ ప్రారంభోత్సవం, మహిళా స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న ఆయన, అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలన గుర్తు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆనాడు ఇందిరమ్మ దయతో ఉమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి మరిన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు.

# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఒక కోవిడ్ - 19 పాజిటివ్ కేసు నమోదు



**మేడ్చల్, ప్రజాజ్వాల:**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ ఉమా గౌరి ఒక కోవిడ్ -19పాజిటివ్ కేసు నమోదైన విషయాన్ని ధృవీకరించారు. ఈ కేసు వ్యక్తి వివేకానంద నగర్, కూకట్‌పల్లి నివాసం కలిగిన ఒక పల్మనాలజిస్ట్ (శ్వాసకోశ డాక్టర్) కావడం గుర్తించబడింది. ఆ వ్యక్తి ఐదు రోజుల పాటు కోవిడ్ ఐసోలేషన్ నిబంధనలను పాటించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ పూర్తయింది ఇప్పటి వరకు వాళ్ల కుటుంబ సభ్యులు ఇతరులలో ఎటువంటి లక్షణాలు కనిపించలేదు. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవు, పూర్తిగా కోలుకున్నారు. ఆయనకు నియంత్రణ చర్యలను కొనసాగించమని సూచించబడింది. కుటుంబ సభ్యులు మరియు సన్నిహితులు వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉన్నారు. ఎవరైనా జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య శాఖకు తెలియజేయాలని సూచించారు. డాక్టర్ సీ ఉమా గౌరి ప్రజలకు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని భరోసా ఇచ్చారు. వైద్యఆరోగ్య, శాఖ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కోవిడ్ లక్షణాలు కనిపించిన సందర్భంలో ప్రజలు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు లేదా పల్లె దవాఖానాలను సంప్రదించాలని సూచించారు.

# నందనవనంలో తీరిన నీటి సమస్య

**అధికారులకు కాలనీవాసుల ధన్యవాదాలు**





**నిజాంపేట్,ప్రజాజ్వాల:**
నిజాంపేట్ కార్పొరేషన్ నాలుగో డివిజన్ డాక్టర్స్ కాలనీలోని నందనవనం పార్కులో నీటి సమస్యను పరిష్కరించిన అధికారులకు ఆకుల సతీష్, కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఎన్ఎంసి కమిషనర్ ను కలిసిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. నందనవనం పార్క్ లో బోర్వెల్ లేకపోవడం వల్ల పార్క్ లో మొక్కలు ఎండిపోతున్నాయని, పార్క్ బోర్డు, ఇతర మరమ్మతులు చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా మెమొరాండం 11ఏప్రిల్ 2025న ఇవ్వడం జరిగిందన్నారు. స్పందించిన కమిషనర్ తక్షణమే పార్కులో పనులు పూర్తి చేయాలని ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించగా ఏప్రిల్ 17 బోర్వెల్ వేయడమే కాకుండా మే నెల మొదటి వారంలో నందనవనం కాలనీ పార్క్ బోర్డు ఏర్పాటు చేశారు. శుక్రవారం బోర్వెల్ మోటార్ బిగించడంతో పార్క్ కావలసిన బోర్ ద్వారా నీరు రావడంపై కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా మున్సిపల్ అధికారులకి ఆకుల సతీష్, స్వాతి, లింగస్వామి, ఈశ్వర్ రెడ్డి, క్రిష్ణమూర్తి, బి శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, రావు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి

**-విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదు**

**-ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి**

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**







**జనగామ జిల్లా, ప్రజాజ్వాల:**
ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అలాగే కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి ఎన్ని రోజులు అయింది? తేమ శాతం ఎంత ఉంది? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? వడ్ల తూకం సరిగా వేస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం అదే మండల (పాలకుర్తి) కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీ సుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.
ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు. రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు తానే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు.ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు. ఈ మేరకు రైతులు స్పందిస్తూ.. ఆగ్రోస్, శ్రీ సుధ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, మొత్తం రూ. 900, రూ. 1150కు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్ లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ 3 రకం విత్తనాలు ఎక్కడా కూడా లేవని రైతులు కలెక్టర్ కు వివరించారు. అందుకు గాను బీటీ 3 విత్తనాలు ఎక్కడా కూడా ఉపయోగించడానికి వీల్లేదని, అవి ఇంకా ప్రభుత్వ ఆమోదం పొందలేదని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వారి గ్రామాల్లోని రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు. తదనంతరం స్థానిక మండలంలోని బమ్మెర గ్రామ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ క్రమంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, పక్కా సమాచారం సేకరించాలని, అర్హులను పారదర్శకంగా గుర్తించాలని, వారి వివరాలను ఆన్లైన్ లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపిడిఓ రాములు, ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.

# లిబరేషన్ పార్టీపై పద్మశాలీలు తప్పుడు ప్రకటనలు మానుకోవాలి

**- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు జీడి సోమయ్య, తాళ్లపల్లి మల్లయ్య**



**జనగామ జిల్లా, ప్రజాజ్వాల:**
అణగారిన వర్గాల కోసం కొట్లాడింది, పోరాడింది లిబరేషన్ నాయకులని, అటువంటి లిబరేషన్ పార్టీపై పద్మశాలీలు తప్పుడు ప్రకటనలు మానుకోవాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు జీడి సోమయ్య, తాళ్లపల్లి మల్లయ్యలు సూచించారు. శుక్రవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. వ్యక్తిగత ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలంగాణ అమరవీరుల స్మారక పిల్లర్ నిర్మించింది ఆర్ అండ్ బి శాఖ అన్నారు. దానిని ఆక్రమించింది కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ట కమిటీ? తప్పుచేసి తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని, వాస్తవాలు ఏంటో ప్రజలకు వివరించేందుకు బహిరంగ చర్చకు సిద్ధం కావాలి, ఎన్నికల ముందు ఎవరి ప్రోద్బలంతో కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు తెరమీదకి వచ్చిందో చర్చిద్దాం రండి, వివాదాన్ని సృష్టించింది మాజీ మంత్రి దయాకర్ రావే, ఆయనను తప్పుదోవ పట్టించింది కోవర్టు నాయకులు, అప్పటి టిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ లో చేరి అమరవీరులపై మొసలి కన్నీరు కారుస్తున్నారు. తెలంగాణ అమరవీరుల స్మారక పిల్లర్ కబ్జాపై తెలంగాణ ఉద్యమకారులు స్పందించడాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు. మరోచోట కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలి, దానికి బాపూజీ చౌరస్తాగా నామకరణం చేయాలి అన్నారు.

# బొమ్మెర ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో అధికారుల పక్షపాతం

**బాధిత లబ్ధిదారుడు జంపాల రాజు ఆరోపణ**




**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామం ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన గ్రామానికి చెందిన నిరుపేద బాధిత లబ్దిదారుడు జంపాల రాజు ఆరోపించారు. గ్రామ సభలో వచ్చిన జాబితాలో తన పేరు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శిని డిపిఓ ముందు ప్రజల ముందు తన పేరు ఎందుకు లేదని అడగగా పొరపాటు అయిందని, సరిచేస్తామని చెప్పారని, తీరా చూస్తే తనకు ఆర్సిసి స్లాబ్ ఉందని, అది సొంత స్లాబ్ అని రాయడం జరిగిందని తెలిపారు. తనకు ఖాళీ స్థలం సుమారు 60 నుండి 80గజాల స్థలం తప్ప ఎలాంటి ఆస్తులు లేవు. అధికారుల ముందు సరి చేస్తా అని చెప్పి కార్యదర్శి తనకు ఇందిరమ్మా ఇల్లు రాకుండా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజల ముందు నన్ను అడుగుతావా అని నీకు ఇల్లు కావాలంటే నాకు సారీ చెప్పి సత్యంను అడిగితే అప్పుడు నీకు ఇందిరమ్మా ఇల్లు ఇప్పిస్తామని అంటున్నారని వాపోయాడు.

# బీహార్ లో అడుపెట్టిన యంగ్ రాకెట్.. గ్రాండ్ వెల్కమ్ మామూలుగా లేదుగా!

ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడి వెలుగులోకి వచ్చిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవ్యాప్తంగా ఆకట్టుకున్నాడు. 7 మ్యాచ్‌ల్లో 252 పరుగులతో, ఒక అద్భుత సెంచరీతో "బాస్ బేబీ వైభవ్"గా గుర్తింపు పొందాడు. టోర్నమెంట్ ముగిశాక స్వస్థలమైన బీహార్‌లో ఘన స్వాగతం లభించింది. ఇప్పుడు అతను భారత అండర్-19 జట్టులోకి ఎంపికై, ఇంగ్లాండ్ పర్యటనకు సిద్ధమవుతున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో అద్భుతమైన ప్రదర్శనతో దేశవ్యాప్తంగా అభిమానులను మెప్పించిన యువ క్రికెట్ స్టార్ వైభవ్ సూర్యవంశీ, టోర్నమెంట్ ముగిసిన వెంటనే తన స్వస్థలమైన బీహార్‌కు తిరిగివచ్చాడు. అక్కడ అతనికి హృదయపూర్వకంగా, భావోద్వేగంగా ఘన స్వాగతం లభించింది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, మిత్రులు అతనికి ఎదురెళ్లి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఆ క్షణాలు ఎంతో ప్రత్యేకమైనవిగా మిగిలిపోయాయి, ఎందుకంటే ఐపీఎల్ చరిత్రలో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడిగా వైభవ్ వార్తల్లో నిలిచాడు. వైభవ్ రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్‌లో అడుగుపెట్టి, కేవలం 14 ఏళ్ల వయసులోనే టీమ్‌కు ముఖ్యమైన ఆటగాడిగా మారాడు. జట్టు మొత్తం సీజన్‌లో కేవలం 4 విజయాలు మాత్రమే సాధించగలిగినా, వైభవ్ తన విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రత్యేకంగా వెలుగులోకి వచ్చాడు. అతను ఆడిన 7 మ్యాచ్‌ల్లో 206 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 252 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ పరుగుల్లో 18 ఫోర్లు, 24 సిక్సర్లు, ఒక అద్భుతమైన సెంచరీ ఉన్నాయి. ఈ ప్రభంజనాత్మక బ్యాటింగ్ ఐపీఎల్ చరిత్రలో అతన్ని అత్యంత యువ సెంచరీ మాంత్రికుడిగా గుర్తించేందుకు కారణమైంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తన అరంగేట్రం సందర్భంగా, అతను తొలి బంతికే సిక్స్ కొట్టి 34 పరుగులతో ఆకట్టుకున్నాడు. కానీ అతను నిజంగా మెరిసిన పోటీ గుజరాత్ టైటాన్స్‌తో జరిగింది. ఆ మ్యాచ్‌లో అతను కేవలం 38 బంతుల్లో 101 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇది ఆయనను ఐపీఎల్‌లో సెంచరీ చేసిన అతి చిన్న వయస్కుడిగా నిలిపింది.



# టాప్ 2 నుంచి గుజరాత్ టైటాన్స్ ఔట్..? జాక్‌పాట్ కొట్టిన బెంగళూరు, పంజాబ్..





ఐపీఎల్ 2025 ప్లేఆఫ్ మ్యాచ్‌ల కోసం 4 జట్లు ఏవో తెలిసిపోయింది. ఇప్పుడు లీగ్ దశలో టాప్-2లో నిలిచేందుకు ఈ జట్ల మధ్య యుద్ధం జరుగుతోంది. టాప్-2లో నిలిచిన జట్లకు ఫైనల్‌కు చేరుకోవడానికి రెండు అవకాశాలు లభిస్తాయి. కానీ, గుజరాత్ చేతిలో ఒక్క ఓటమి మొత్తం ఆటనే మార్చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో లీగ్ దశ చివరి దశకు చేరుకుంది. ప్లేఆఫ్స్‌కు చేరుకునే 4 జట్లు నిర్ణయమైంది. గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్లు మొదటి నాలుగు స్థానాల్లో తమ స్థానాన్ని నిర్ధారించుకున్నాయి. అయితే, ఇప్పుడు టాప్-2లో నిలిచే పోరాటం తీవ్రమైంది. ఇందులో ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్ జట్లకు పెద్ద అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. లీగ్ దశలో ఇప్పటివరకు ఉన్న పరిస్థితి ప్రకారం, గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పటి వరకు 13 మ్యాచ్‌ల్లో 9 విజయాలు, 18 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్ నెట్ రన్ రేట్ ం0.602గా ఉంది. మరోవైపు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ రెండూ 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, 17 పాయింట్లతో వరుసగా రెండవ, మూడవ స్థానంలో ఉన్నాయి. ఆర్‌సీబీ నెట్ రన్ రేట్ ం0.482 కాగా, పంజాబ్ కింగ్స్ నికర రన్ రేట్ ం0.389గా ఉంది. ముంబై ఇండియన్స్ 13 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, 16 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉంది. నెట్ రన్ రేట్ ం1.292గా ఉంది. గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం ముందంజలో ఉండవచ్చు. కానీ, ఇప్పుడు టాప్-2తో లీగ్ దశను ముగించడం చాలా కష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే, లక్నోతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. దీంతో బిగ్ షాక్ తగిలింది. గుజరాత్ టైటాన్స్ జట్టుకు లీగ్ దశలో ఇప్పుడు ఒకే ఒక మ్యాచ్ మిగిలి ఉంది. ఈ సందర్భంలో గరిష్టంగా 20 పాయింట్లను చేరుకోవచ్చు. పంజాబ్ కింగ్స్ 20 కంటే ఎక్కువ పాయింట్లు పొందే అవకాశం ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లకు లీగ్ దశలో 2-2 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ రెండు జట్లు తమ మిగిలిన మ్యాచ్‌లను గెలిస్తే, 21-21 పాయింట్లతో లీగ్ దశను ముగించవచ్చు. అంటే, ఈ రెండు జట్లు టాప్-2లో కొనసాగుతాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ మిగిలిన 2 మ్యాచ్‌లను హైదరాబాద్, లక్నో జట్లతో ఆడాలి. అలాగు, పంజాబ్ ఢిల్లీ, ముంబైలను ఎదుర్కోవలసి ఉంది. మరోవైపు, ముంబై జట్టు గరిష్టంగా 18 పాయింట్లను మాత్రమే చేరుకోగలదు. ఇటువంటి పరిస్థితిలో టాప్-2లో నిలిచిపోవడం కొంచెం కష్టం.

# ఇంగ్లండ్ టూర్‌కి ముందే భారత జట్టుకు షాకింగ్ న్యూస్.. టెస్ట్ సిరీస్ నుంచి బుమ్రా ఔట్?



జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లే ఆడనున్నట్లు బీసీసీఐ సమాచారం. ఈ నిర్ణయం అతని ఫిట్‌నెస్, పనిభారం నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. భారత జట్టు మే 24 లేదా 25న ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు జట్టును ప్రకటించే అవకాశం ఉంది. అప్పుడు ఈ విషయాలపై పూర్తి స్పష్టత వస్తుంది. టీమిండియా పేస్ దళానికి వెన్నెముక అయిన జస్ప్రీత్ బుమ్రా.. రాబోయే ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఐదు మ్యాచ్‌లకు గాను కేవలం మూడు మ్యాచ్‌లలో మాత్రమే పాల్గొనే అవకాశం ఉంది. బీసీసీఐ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం, బుమ్రా పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్న విషయం తెలిసిందే. 2024-25 ఆస్ట్రేలియా పర్యటనలోని చివరి టెస్టులో వెన్ను గాయం కారణంగా అతను కొన్ని నెలల పాటు ఆటకు దూరమయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఐపీఎల్ 2025లో ప్రారంభ మ్యాచ్‌లకు కూడా అతను అందుబాటులో లేడు. ఐపీఎల్‌లో తిరిగి మైదానంలోకి వచ్చినప్పటికీ, టెస్ట్ క్రికెట్‌కు అవసరమైన పూర్తి ఫిట్‌నెస్‌ను ఇంకా సాధించలేదని నివేదికలు సూచిస్తున్నాయి. ఇంగ్లాండ్‌లో ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ ఉండటం, టెస్ట్ క్రికెట్‌లో పేసర్లకు ఎక్కువ పనిభారం ఉండటం వంటి అంశాలను బీసీసీఐ పరిగణనలోకి తీసుకుంది. బుమ్రాకు మరోసారి గాయం కాకుండా, అతని కెరీర్‌ను సుదీర్ఘకాలం కొనసాగించడానికి ఈ పనిభార నిర్వహణ అవసరమని బోర్డు భావిస్తోంది. గతంలో కూడా బుమ్రా గాయాల కారణంగా కీలక సిరీస్‌లకు దూరమైన సందర్భాలు ఉన్నాయి. బీసీసీఐ అధికారులు మాట్లాడుతూ, ఐదు టెస్టుల సిరీస్‌లో కెప్టెన్, వైస్ కెప్టెన్ స్థిరంగా ఉండాలని కోరుకుంటున్నారని, బుమ్రా అన్ని మ్యాచ్‌లలో ఆడకపోవచ్చు కాబట్టి, వైస్ కెప్టెన్సీ బాధ్యతలను యువ ఆటగాళ్లకు అప్పగించే అవకాశం ఉందని తెలిపారు. శుభ్‌మన్ గిల్ లేదా రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం భారత జట్టుకు ఒక సవాలుగా మారవచ్చు. ఇంగ్లాండ్ పిచ్‌లపై బుమ్రా అనుభవం, అతని బౌలింగ్ నైపుణ్యం జట్టుకు చాలా కీలకం. అయితే, అతని ఆరోగ్యాన్ని పరిరక్షించడం కూడా అంతే ముఖ్యం. బుమ్రా లేని మ్యాచ్‌లలో ఇతర పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ వంటి వారికి ఎక్కువ బాధ్యత ఉంటుంది. మొత్తంమీద, జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లే ఆడనున్నట్లు బీసీసీఐ సమాచారం. ఈ నిర్ణయం అతని ఫిట్‌నెస్, పనిభారం నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. భారత జట్టు మే 24 లేదా 25న ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు జట్టును ప్రకటించే అవకాశం ఉంది. అప్పుడు ఈ విషయాలపై పూర్తి స్పష్టత వస్తుంది.

# తోటి టీంమేట్ పై కేసు ఫైల్ చేసిన DSP దీప్తి శర్మ! అసలు ముచ్చట ఏంటంటే?



భారత క్రికెటర్, డీఎస్పీగా పనిచేస్తున్న దీప్తి శర్మ, తన సహ ఆటగాడు అరుషి గోయెల్‌పై రూ.25 లక్షల మోసం, దొంగతనంతో క్రిమినల్ ఫిర్యాదు చేశారు. అరుషి, అపార్ట్‌మెంట్ తాళాలు మార్చి ఆభరణాలు, నగదు దోచుకెళ్లినట్టు ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. దీనిపై ఆధారాలు దొరికిన నేపథ్యంలో అరుషిపై  సెక్షన్ల కింద కేసు నమోదయ్యింది. వ్యక్తిగతంగా మొదలైన ఈ వివాదం మహిళల క్రికెట్ నమ్మకానికి తీవ్ర దెబ్బతీసే స్థాయికి చేరింది. భారత మహిళల క్రికెట్ జట్టులో స్టార్ ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందిన దీప్తి శర్మ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పోలీస్ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్  గా సేవలు అందిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆమె తన సహ క్రికెటర్ అయిన అరుషి గోయెల్‌పై రూ.25 లక్షల మోసం, దొంగతనం కేసుతో సంచలనం రేపారు. దీప్తి ఆగ్రాలోని తన అపార్ట్‌మెంట్ నుంచి అరుషి విలువైన ఆభరణాలు, నగదు, విదేశీ కరెన్సీ దొంగిలించిందని ఆరోపిస్తూ సదర్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ ఫిర్యాదు నమోదు చేయించారు. అరుషి గోయెల్ రెండు సంవత్సరాలుగా దీప్తితో సన్నిహితంగా ఉండి, వృత్తిపరమైన సంబంధాన్ని నమ్మించి మోసం చేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై దీప్తి సోదరుడు సుమిత్ శర్మ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, అరుషి గోయెల్ తాళాలు మార్చి, అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించి బంగారు-వెండి ఆభరణాలు, ?2 లక్షల విదేశీ కరెన్సీ సహా విలువైన వస్తువులను దోచుకెళ్లిందని పేర్కొనబడింది. అదనంగా, దీప్తిని మోసం చేయడానికి గోయెల్ తన కుటుంబంలో కల్పిత అత్యవసర పరిస్థితులను చూపిస్తూ డబ్బులు అడిగి తీసుకుందని, కానీ ఆ తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు నిరాకరించిందని ఆరోపించారు. ఎఫ్ఐఆర్‌లో అరుషి తల్లిదండ్రులు కూడా దీప్తిని ఆర్థికంగా దోచారని ఆరోపణలు ఉన్నాయి. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఆరోపణల్లో ఆధారాలు కనుగొనడంతో, అరుషి గోయెల్‌పై భారతీయ న్యాయ విధానంలోని  సెక్షన్లు 305(%ఋ%) (దొంగతనం), 331(3) (ఇంటిలో దొంగతనం), 316(2) (నేరపూరిత నమ్మక ద్రోహం), 352 (శాంతికి భంగం కలిగించడం) కింద కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో  వారియర్జ్ తరఫున ఇద్దరు క్రికెటర్లు, దీప్తి శర్మ, అరుషి గోయెల్ ఒకే డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకునే స్థాయి నుంచి పరస్పర ఆరోపణల వరకు వెళ్ళిపోయారు. ఈ సంఘటన మహిళల క్రికెట్, ఆటగాళ్ల మధ్య నమ్మక సంబంధాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపించే అవకాశముంది. ప్రస్తుతం దీప్తి శర్మ ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టుతో సన్నాహకాలలో ఉన్నందున, ఆమె ప్రత్యక్ష ప్రమేయంపై చర్యలు తీసుకోవడం కాస్త కష్టంగా మారింది. అయితే ఈ కేసు పై మరింత స్పష్టత వచ్చే అవకాశముంది. అరుషి గోయెల్ ఈ ఆరోపణలపై ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఇవ్వకుండా మౌనం పాటించడంతో ఈ వ్యవహారం మరింత అనుమానాస్పదంగా మారింది. మొత్తం మీద, ఇద్దరు క్రికెటర్ల మధ్య వ్యక్తిగత వివాదం ఇప్పుడు న్యాయస్థాయికి చేరిన ఈ ఘటన, మహిళల క్రీడా రంగాన్ని కుదిపేస్తోంది.

# రిటైర్మెంట్ ఇచ్చేసిన లంకేయుల మెయిన్ పిల్లర్! ఆ రోజే తుది మ్యాచ్ అంటూ.. ఎమోషనల్ పోస్ట్



శ్రీలంక ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. తన 17 ఏళ్ల టెస్ట్ ప్రయాణంలో 8167 పరుగులు చేసి, 16 సెంచరీలు సాధించి శ్రీలంకకు అనేక విజయాలు అందించాడు. గొప్ప బ్యాటింగ్‌తో పాటు జట్టు నాయకత్వంలోనూ కీలక పాత్ర పోషించాడు. బంగ్లాదేశ్‌తో వచ్చే టెస్ట్ తర్వాత టెస్ట్ ఫార్మాట్‌ను వీడనున్న మాథ్యూస్, వైట్ బాల్ క్రికెట్‌కి మాత్రం అందుబాటులో ఉంటానని తెలిపాడు. శ్రీలంక క్రికెట్‌లో ఒక శకం ముగిసింది. దేశపు సీనియర్ క్రికెటర్, ప్రతిభావంతుడు ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ నిర్ణయాన్ని అతను తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ అయిన %శ% ద్వారా వెల్లడించాడు. మాథ్యూస్ రిటైర్మెంట్ వార్త క్రికెట్ అభిమానులందరినీ భావోద్వేగానికి గురిచేసింది, ఎందుకంటే అతను గత 17 సంవత్సరాలుగా శ్రీలంక టెస్ట్ క్రికెట్‌కు కీలకస్తంభంగా నిలిచాడు. వచ్చే నెల బంగ్లాదేశ్‌తో ప్రారంభమయ్యే టెస్ట్ సిరీస్‌లో తొలి మ్యాచ్ తరువాత టెస్ట్ ఫార్మాట్‌కి స్వస్తి చెబుతానని ప్రకటించాడు. అయితే, వైట్-బాల్ క్రికెట్‌కి అందుబాటులో ఉంటానని స్పష్టంగా పేర్కొన్నాడు. తన పోస్ట్‌లో మాథ్యూస్, దేశానికి 17 సంవత్సరాల పాటు శ్రద్ధగా సేవ చేయగలిగినందుకు గర్వంగా ఉందని, ఈ ప్రయాణంలో తన కుటుంబం, మిత్రులు, సహచరులు, అభిమానులు అందించిన అండతోనే ఇది సాధ్యమైందని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాడు. 2009లో పాకిస్థాన్‌తో గాలె టెస్ట్‌లో అరంగేట్రం చేసిన మాథ్యూస్, తన స్టైలిష్ బ్యాటింగ్, నిలకడగల టెక్నిక్‌తో చిరకాలం శ్రీలంక మిడిలార్డర్‌కు వెన్నెముకగా నిలిచాడు. మహేల జయవర్ధనే, కుమార్ సంగక్కర వంటి దిగ్గజుల రిటైర్మెంట్ తర్వాత దినేష్ చండిమాల్‌తో కలిసి జట్టును ముందుకు నడిపించాడు.

బౌలింగ్ విభాగంలో గాయాల కారణంగా పూర్తి స్థాయిలో నిపుణతను చూపలేకపోయినా, బ్యాటింగ్‌లో మాత్రం మాథ్యూస్ తన ప్రతిభను నిరూపించాడు. 118 టెస్టుల్లో 44.62 సగటుతో 8167 పరుగులు చేసి, శ్రీలంకకు అనేక చిరస్మరణీయ విజయాలు అందించాడు. ఇందులో 16 శతకాలు, 45 అర్ధశతకాలు ఉన్నాయి. అతని బాటింగ్‌లో స్పిన్, పేస్ బౌలింగ్‌లను సమర్థంగా ఎదుర్కొనే నైపుణ్యం స్పష్టంగా కనిపించింది. ఈ కారణంగా అతను ఆసియా ఉపఖండంలోని అత్యుత్తమ బ్యాటర్‌లలో ఒకడిగా గుర్తింపు పొందాడు. ఏంజెలో మాథ్యూస్ రిటైర్మెంట్‌తో శ్రీలంక టెస్ట్ జట్టుకు ఓ అపూర్వమైన అధ్యాయం ముగిసినట్టే. కానీ వైట్ బాల్ క్రికెట్‌లో ఇంకా సేవలు అందించనున్నట్టు తెలిపిన ఆయన నుంచి అభిమానులు మరిన్ని అద్భుత ప్రదర్శనలు ఆశిస్తున్నారు. టెస్ట్ క్రికెట్‌లో మాథ్యూస్ పేరును శాశ్వతంగా గుర్తుంచుకునేలా అతను తన ఆటతీరుతో ముద్ర వేసుకున్నాడు.

# 9 సీజన్లుగా తగ్గేదేలే.. ఐపీఎల్ హిస్టరీలో సరి కొత్త చరిత్ర సృష్టించిన బుమ్రా.. అదేంటంటే?



ఐదుసార్లు ఛాంపియన్లు ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. దీనికి ప్రధాన కారణం జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన ప్రదర్శన. గత 9 ఐపీఎల్ సీజన్లలో వరుసగా 15 కి పైగా వికెట్లు తీసిన రికార్డు బుమ్రా పేరిట ఉంది. బుమ్రా ఎకానమీ రేటు కూడా ముంబై విజయానికి దోహదపడింది. ఐదుసార్లు ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ మరోసారి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. తొలి మ్యాచ్‌ల్లో చాలా పేలవ ప్రదర్శన చేసిన ఆ జట్టు, గత 8 మ్యాచ్‌ల్లో 7 గెలిచి ప్లేఆఫ్స్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. ముంబై జట్టు ఈ విజయానికి కారణం జస్ప్రీత్ బుమ్రా అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఐదుసార్లు ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ మరోసారి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. తొలి మ్యాచ్‌ల్లో చాలా పేలవ ప్రదర్శన చేసిన ఆ జట్టు, గత 8 మ్యాచ్‌ల్లో 7 గెలిచి ప్లేఆఫ్స్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. ముంబై జట్టు ఈ విజయానికి కారణం జస్ప్రీత్ బుమ్రా అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సీజన్‌లో బుమ్రా ఇప్పటివరకు 16 వికెట్లు పడగొట్టి, ఐపీఎల్‌లో రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో వరుసగా 9 సీజన్లలో అద్భుతంగా రాణించిన ఏకైక బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. అతను వరుసగా 9 సీజన్లలో 15 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టగలిగాడు. ఈ సీజన్‌లో బుమ్రా ఇప్పటివరకు 16 వికెట్లు పడగొట్టి, ఐపీఎల్‌లో రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో వరుసగా 9 సీజన్లలో అద్భుతంగా రాణించిన ఏకైక బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. అతను వరుసగా 9 సీజన్లలో 15 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టగలిగాడు. 2016 నుంచి తన విజయ పరంపరను కొనసాగిస్తున్న బుమ్రా, అప్పటి నుంచి ప్రతి ఎడిషన్‌లోనూ 15 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టాడు. 2017లో 20 వికెట్లు తీసిన బుమ్రా, 2018లో 17 వికెట్లు, 2019లో 19 వికెట్లు పడగొట్టాడు. 2016 నుంచి తన విజయ పరంపరను కొనసాగిస్తున్న బుమ్రా, అప్పటి నుంచి ప్రతి ఎడిషన్‌లోనూ 15 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టాడు. 2017లో 20 వికెట్లు తీసిన బుమ్రా, 2018లో 17 వికెట్లు, 2019లో 19 వికెట్లు పడగొట్టాడు. 2020లో 27 వికెట్లు తీసిన బుమ్రా తన ఐపీఎల్ కెరీర్‌లో అత్యుత్తమ సంవత్సరాన్ని గడిపాడు. ఆ తర్వాత 2021లో 21 వికెట్లు తీసిన బుమ్రా.. 2022లో 15 వికెట్లు, 2024లో 20 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు ఈ సీజన్‌లో ఇప్పటివరకు 16 వికెట్లు పడగొట్టాడు. 2020లో 27 వికెట్లు తీసిన బుమ్రా తన ఐపీఎల్ కెరీర్‌లో అత్యుత్తమ సంవత్సరాన్ని గడిపాడు. ఆ తర్వాత 2021లో 21 వికెట్లు తీసిన బుమ్రా.. 2022లో 15 వికెట్లు, 2024లో 20 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు ఈ సీజన్‌లో ఇప్పటివరకు 16 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా వికెట్లు పడగొట్టడం ఒక్కటే కాదు. ఎకానమీ రేటు కూడా అద్భుతంగా ఉంది. గత 9 సీజన్లలో 5 సీజన్లలో బుమ్రా ఎకానమీ రేటు ఓవర్‌కు 7 పరుగుల కంటే తక్కువగా ఉంది. పెద్ద విషయం ఏమిటంటే బుమ్రా ఎప్పుడూ 8 ఎకానమీ రేటుతో పరుగులు ఇవ్వలేదు. బుమ్రా గణాంకాలు నిజంగా అద్భుతమైనవి. బుమ్రా వికెట్లు పడగొట్టడం ఒక్కటే కాదు. ఎకానమీ రేటు కూడా అద్భుతంగా ఉంది. గత 9 సీజన్లలో 5 సీజన్లలో బుమ్రా ఎకానమీ రేటు ఓవర్‌కు 7 పరుగుల కంటే తక్కువగా ఉంది. పెద్ద విషయం ఏమిటంటే బుమ్రా ఎప్పుడూ 8 ఎకానమీ రేటుతో పరుగులు ఇవ్వలేదు. బుమ్రా గణాంకాలు నిజంగా అద్భుతమైనవి. ఢిల్లీ క్యాపిటల్స్‌ను 59 పరుగుల తేడాతో ఓడించి ముంబై ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. మొదట్లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలిచిన ముంబై.. ఆ తర్వాత అద్భుతమైన పునరాగమనం చేసి, వరుసగా 6 మ్యాచ్‌లను గెలిచి నాకౌట్ రౌండ్‌లోకి ప్రవేశించింది. ఢిల్లీ క్యాపిటల్స్‌ను 59 పరుగుల తేడాతో ఓడించి ముంబై ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. మొదట్లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలిచిన ముంబై.. ఆ తర్వాత అద్భుతమైన పునరాగమనం చేసి, వరుసగా 6 మ్యాచ్‌లను గెలిచి నాకౌట్ రౌండ్‌లోకి ప్రవేశించింది.


# ఆ స్టాక్ రికమండేషన్లు నావి కావు.. ఇన్వెస్టర్లకు నిఖిల్ కామత్ అలర్ట్!



స్కామ్.. స్కామ్.. స్కామ్.. రోజూ దీనికి సంబంధించి ఏదోఒక వార్త బయటకు వస్తూనే ఉంది. ప్రస్తుతం ట్రెండ్‌లో నడుస్తున్న అంశాన్ని ఆసరాగా చేసుకొని కేటుగాళ్లు కొత్త పంథాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెరిగాయి. దీనిపై అవగాహన లేకపోయినా పెద్ద మొత్తంలో డబ్బులొస్తాయనే ఆశతో చాలామంది వీటిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు. అలాంటివారిపై కేటుగాళ్లు కన్నేశారు. దీనికోసం రూపొందించిన యాడ్‌లో ఏకంగా బ్రోకరేజ్ సంస్థకు చెందిన వ్యక్తి ఫొటోనే ఉపయోగించారు. "ఏప్రిల్‌లో మంచి లాభాలు తెచ్చిపెట్టే స్టాక్స్ గురించి చెబుతాం. దీనికోసం మా వాట్సప్ గ్రూప్‌లో చేరండి. రోజూ 1–3 స్టాక్‌లు ఎంపిక చేయాలని సూచిస్తాం. వెంటనే దరఖాస్తు చేసుకోండి. ఫస్ట్ అప్లై చేసుకున్న 1000 మందికి మాత్రమే ఉచితం" అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ప్రకటన వచ్చింది. ఈ ప్రకటనపై ఏకంగా స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ ఫొటో కనిపిస్తుంది. ఆయనే స్వయంగా స్టాక్‌లు సజెస్ట్ చేస్తారంటూ ఆ యాడ్‌ను తయారుచేశారు. ఈ పోస్ట్ నెట్టింట నిఖిల్ కంటపడింది. దీంతో ఆయన "ఎక్స్" వేదికగా స్పందించారు. "ఈ ప్రకటన నా నుంచి వచ్చింది కాదు. నేను ఎలాంటి వాట్సప్ గ్రూపుల్లో చేరాలని ప్రకటన చేయలేదు. దయచేసి ఇటువంటి స్కామ్‌లపై జాగ్రత్త వహించండి" అంటూ కామత్ పోస్ట్ చేశారు. తాను ఎటువంటి పెయిడ్ ప్రమోషన్లు చేయనని స్పష్టంచేస్తూ యాడ్‌కు సంబంధించిన ఫొటోను పంచుకున్నారు. మరోవైపు.. స్టాక్‌మార్కెట్ పెట్టుబడుల పేరిట జరుగుతున్న మోసాలు ఎక్కువగా బయటకొస్తున్నాయి. ఇటీవల నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ చీఫ్ ఎండీ, సీఈఓ ఆశిష్‌కుమార్ చౌహాన్‌కు చెందిన వీడియో కూడా నెట్టింట చక్కర్లు కొట్టింది. పెట్టుబడులు పెట్టాలంటూ ఆయన ప్రచారం చేస్తున్నట్లు డీప్‌ఫేక్ వీడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేశాయి. దీంతో ఎన్ఎస్ఈ స్పందించి ఇలాంటి వీడియోలతో జాగ్రత్త వహించాలని హెచ్చరించిన విషయం తెలిసిందే.

# బిజినెస్

## నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు.. సెన్సెక్స్ ఏ 74,908



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు సూచీలపై ప్రభావం చూపుతున్నాయి. ఉదయం 9:33 గంటల సమయంలో సెన్సెక్స్ 129 పాయింట్లు పతనమై 74,908 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 35 పాయింట్లు కుంగి 22,718 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.35 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్–30 సూచీలో ఎన్‌టీపీసీ, ఎల్ అండ్ టీ, టాటా మోటార్స్, టీసీఎస్, పవర్‌గ్రిడ్, ఎంఅండ్ఎం, నెస్లే ఇండియా, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. సన్‌ఫార్మా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతీ, ఏషియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టైటన్, హెచ్‌యూఎల్, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా ప్రధాన సూచీలు మిశ్రమంగా కొనసాగుతున్నాయి. అమెరికాలో మార్చి ద్రవ్యోల్బణం అంచనాల కంటే ఎగువన నమోదైంది. ద్రవ్యోల్బణం లక్ష్యానికి దిగి వచ్చాకే, కీలక రేట్ల కోతపై ఆలోచన చేస్తామని ఫెడరల్ రిజర్వ్ స్పష్టం చేసింది. ఐరోపా కేంద్రబ్యాంక్ అందుకు భిన్నంగా ఉంది. కీలక ప్రామాణిక రేట్లను రికార్డు గరిష్ఠ స్థాయి అయిన 4% వద్దే ఇప్పటికీ కొనసాగిస్తున్నా, వీటిని తగ్గించే అంశం పరిశీలనలో ఉందని బ్యాంక్ ప్రెసిడెంట్ క్రిస్టీన్ లగార్డే పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 90.26 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు' బుధవారం నికరంగా రూ.2,778.17 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు' సైతం రూ.163.36 కోట్ల స్టాక్స్‌ను కొన్నారు.


# 2023-24లో సిప్ పెట్టుబడులు రూ.2 లక్షల కోట్లు



దిల్లీ: మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పరిశ్రమలోకి క్రమానుగత పెట్టుబడి ప్రణాళిక (సిప్)ల మార్గంలో 2023–24లో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు తరలి వచ్చాయి. వార్షిక ప్రాతిపదికన ఈ మొత్తం 28% పెరిగినట్లయ్యిందని భారత మ్యూచువల్ ఫండ్‌ల సంఘం యాంఫీ గణాంకాలు వెల్లడించాయి. గత ఏడేళ్లలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల్లో సిప్‌ల వాటా నాలుగింతలు పెరగడం విశేషం. 2016–17లో ఈ రూపంలో రూ.43,291 కోట్ల పెట్టుబడులే వచ్చాయి. ఏడాది వ్యవధిలో: 2023 మార్చిలో రూ.14,276 కోట్లు మ్యూచువల్ ఫండ్ సిప్‌లలోకి రాగా, 2024 మార్చిలో ఈ మొత్తం 35% వృద్ధితో జీవనకాల గరిష్ఠ స్థాయి రూ.19,270 కోట్లకు చేరాయి. రెండు నెలలుగా సిప్ మొత్తాలు స్థిరంగా రూ.19,000 కోట్ల పైనే నమోదవుతున్నాయి. మదుపర్లు క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి వ్యూహాలతో ముందుకు రావడం, ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తుపై అంచనాలు పెరగడమే ఇందుకు నేపథ్యమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2024 మార్చి నాటికి సిప్ ఖాతాల సంఖ్య రికార్డు స్థాయిలో 8.4 కోట్లకు చేరాయంటేనే మదుపర్ల నమ్మకం అర్థమవుతోంది. సిప్ ఏయూఎం (నిర్వహణలోని ఆస్తుల విలువ) రూ.10.71 లక్షల కోట్లకు చేరింది. ఫిబ్రవరిలో ఇది రూ.10.52 లక్షల కోట్లుగా ఉంది. మదుపర్లు క్రమశిక్షణతో సంపద సృష్టించాలనుకుంటున్నారని, అందుకే సిప్‌లను బలంగా నమ్ముతున్నారని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## జిలేబీ పేరులో ట్విస్ట్.. అసలు విషయం తెలిస్తే షాకవుతారు..



మనలో జిలేజీ అంటే ఇష్టం లేని వారుండరు. అయితే... దీనికి మరోపేరు ఉందని చాలామందికి తెలియదు. దీనికి శతాబ్దాల క్రితమే మరో పేరుతో పిలిచేవారు. అసలు దాని పేరు ఏంటో.. ఆ పేరు పోయి జిలేజీగా ఎలా మారిపోయిందో.. ఇట్లాంటి వివరాలన్నీ ఈ కథనంలో తెలుపుకుందాం పదండి మరి... కితాబ్ అల్ – తబిఖ్ (10వ శతాబ్ది), నియామత్ – నామా (13వ శతాబ్ది) వంటి గ్రంథాల్లో 'జలాబియా' అనే మిఠాయి ప్రస్తావన ఉంది. ఈ వంటకాన్ని గోధుమ పిండి, కోడిగుడ్లు, పాలు కలిపిన పిండితో పునుగులు వేగించి పంచదార పాకంలో ముంచి తయారు చేసేవారు. ఈ జలాబియా మనదేశానికి వచ్చేసరికే దక్షిణాదిలో ఇమ్మర్తి అనే వంటకం ఉంది! ఇమ్మర్తిని రెండు రకాలుగా చేసేవారు. దూదిలా రుబ్బిన మినప్పిండిని జంతికల మాదిరిగా వత్తి నూనెలో వేగించి, పాకంలో ముంచిన ఇమ్మర్తులు ఒకరకం కాగా, గోధుమపిండి, పెరుగు, నెయ్యి కలిపి జంతికలు వండి పాకంలో ముంచిన ఇమ్మర్తులు మరోరకం. ఆయుర్వేద గ్రంథాలు ఈ ఇమ్మర్తిని కుండలిని అని పేర్కొన్నాయి. జలాబియా ప్రాచుర్యంలోకి రావటంతో గోధుమపిండితో చేసిన ఇమ్మర్తిని 'జలేబీ' అని భారతీయులు పిల్చుకున్నారు. నిజానికి పర్షియన్ల జలాబియాకీ, భారతీయ జలేబీకీ తయారీలో గానీ, రంగు, రుచి, వాసన, ఆకారంలో గానీ అసలు పోలికే లేదు. అయినా, ఆహార చరిత్రకారులు జలేబీ పర్షియన్ల నుండే వచ్చిందని రాశారు. పేరు మాత్రమే స్వీకరించారు గానీ వంటకం మూలాలు పూర్తిగా భారతీయమైనవే! ఈ జలేబీ తెలుగువాళ్ల నోట జిలేబీగా మారింది. మహమ్మదీయుల పాలనలో మన భక్ష్యాలకు ప్రభువుల పేర్లు పెట్టడం పరిపాటిగా ఉండేది. మినప్పిండితో చేసిన ఇమ్మర్తిని తెలుగువాళ్లు జహంగీరు పేరుతో 'జాంగరీ' అన్నారు. ఉత్తరాదివాళ్లు జాంగరీని 'ఉరద్ కీ జలేబీ' అనే పిలుస్తారు నేటికీ! అక్బర్ పాదుషా పేరుతో ఏర్పడిన 'బాదుషా' కూడా అలాంటిదే! 1856 – 62లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ చార్లెస్ కానింగ్ భార్య పేరుతో బెంగాలీలు ఒక స్వీటుకి 'లేడీకెనీ' అనే పేరు పెట్టారు. అందువల్ల, ఇమ్మర్తి / కుండలిని వంటకాన్ని 'జలేబీ'గా పిలవడంలో ఆశ్చర్యం లేదు. జిలేబీ పిండిని తయారు చేసేటప్పుడు గోధుమపిండిలో సగం పుల్లపెరుగు, పెరుగులో సగం నెయ్యి కలిపి బాగా నానబెడతారు. పెరుగులోని మంచి బ్యాక్టీరియా వలన ఇది ప్రోబయాటిక్‌గా మారుతుంది. అయితే, వేడి నూనెలో వేయించేసరికి ఈ బ్యాక్టీరియా నశించినా, పెరుగువల్ల వచ్చే క్యాల్షియంలాంటి పోషకాలు మాత్రం జిలేబీలో మిగిలిపోతాయి. జిలేబీని పెరుగుతో తింటే కోల్పోయిన ప్రోబయాటిక్ గుణాలు సంపూర్ణంగా అందు తాయి. అమీబియాసిస్, అతిసారం, కలరా, అసిడిటీ వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. జిలేబీని ఉత్తరాది ప్రజలు ఉదయాన్నే పెరుగుతో తినడం శాస్త్రీయమే! జిలేబీని నూనెలో వేగించేటప్పుడు పెరుగులోని అమైనో యాసిడ్లు, గోధుమ పిండిలోని చక్కెర పదార్థాలు పరస్పరం రసాయన చర్య (మైలార్డ్ రియాక్షన్)కు లోనై జిలేబీ కాషాయ రంగులోకి మారుతుంది, కర కరగా అవుతాయి. వేడి పాకంలో ముంచిన తరువాత కూడా ఈ రియాక్షన్ కొనసాగుతుంది. అందుకే, జిలేబీని తగినంత రంగు రాగానే తీసేయాలి. మరీ నల్లగా మాడితే ఎక్రిలమైడ్ అనే హానికర రసాయనం ఉత్పత్తి అవుతుంది. ఉత్తరాదిలో నల్లగా మాడిన జిలేబీని 'కాలా జిలేబీ' అంటారు. ఇది హానికరమైన వంటకమే! ఆయుర్వేద గ్రంథాల్లో జిలేబీ గురించి ఇలా ఉంది – "ఏషా కుండలినీ నామ్నా పుష్టికాంతి బలప్రదా ధాతువృద్ధి కరీ వృష్యా రుచ్యా చక్షి ప్రతర్పణి" అని. జిలేబీ శరీరానికి పుష్టినిస్తుంది, కాంతిమంతం చేస్తుంది. బలం ఇస్తుంది. ధాతువుల్ని (టిష్యూలను) పెంచుతుంది, రుచిని కలిగిస్తుంది. తర్పణి అంటే కొంచెం తింటే చాలు, సంతృప్తి కలుగుతుంది. సాధారణంగా చక్కెర లేదా బెల్లంతో తీగ పాకం తయారు చేస్తారు. బెల్లం పాకం కొంత మెరుగైనది. ఈ పాకంలో ఏలకుల పొడి, పచ్చకర్పూరం కలిపితే రుచికరంగా ఉంటుంది. రంగురసాయనాలు కలపొద్దు. మైదా కన్నా గోధుమపిండి, మొక్కజొన్న పిండి, రాగిపిండి, పండ్ల గుజ్జు కలిపి తయారు చేసిన జిలేబీలు ఆరోగ్యకరమైనవి! జిలేబీలు తిన్నాక వేడి నీళ్లు తాగితే తేలికగా అరుగుతుంది. ఇమ్మర్తి, జిలేబీగా పేరు, రూపం మారినా, రుచి మాత్రం మన వారసత్వ సంపదకు మధురమైన గుర్తుగా నిలిచిపోయింది. తీపి అనుభూతిని అందించడమే కాదు, శరీరానికి పుష్టిప్రదమైనవి ఈ జిలేబీలు!

## ఆరోగ్యంగా ఉండాలనుకుంటున్నారా.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..



ఈ సింపుల్ టిప్స్ ఫాలో అయితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా 50 ఏళ్లు అయినా ఏలాంటి వ్యాధుల బారిన పడకుండా హ్యాపీగా ఉంటారని అంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకుంటారు. కానీ, ప్రస్తుత జీవనశైలి కారణంగా చాలా మంది చిన్న వయసులోనే అనేక వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, ఈ సింపుల్ టిప్స్‌తో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా 50 ఏళ్లు అయినా ఏలాంటి వ్యాధుల బారిన పడకుండా హ్యాపీగా ఉంటారని అంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండటానికి మీ ఆహారంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోండి. దీని కోసం, ప్రతిరోజూ మీ ఆహారంలో తృణధాన్యాలను చేర్చుకోండి. ఈ ఆహారాలు అనేక రకాల పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. శారీరకంగా శ్రమ చేయకపోతే మీరు ఊబకాయం సమస్యతో బాధపడాల్సి వస్తుంది. అంతేకాకుండా మీ ఎముకలు, కండరాలు కూడా బలహీనపడతాయి. అలాగే, శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా జరగదు. ఒక నివేదిక ప్రకారం, ఎక్కువ కాలం జీవించడానికి ప్రతిరోజూ 10 వేల అడుగులు నడవడం చాలా ముఖ్యం. జిమ్‌కి వెళ్లని లేదా తీవ్రమైన వ్యాయామాలు చేయని వారు ఫిట్‌గా, యాక్టివ్‌గా ఉండటానికి నడవడం చాలా ముఖ్యం. రోజంతా ల్యాప్‌టాప్, మొబైల్ తో ఉండే బదులు కాసేపు బయటకు వెళ్లి సహజ వెలుతురులో ఉండటం మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. సూర్యరశ్మి కాంతి సహజ వనరు అని ఇది విటమిన్ డిని కూడా అందిస్తుందని చెబుతున్నారు. ఇది ఎముకలు, దంతాలు, శరీరంలో అనేక ఇతర అంతర్గత విధులను నిర్మించడంలో సహాయపడుతుందని అంటున్నారు. మీరు ఎముకల వ్యాధిని నివారించాలనుకుంటే విటమిన్ డి కోసం ఉదయం అరగంట పాటు ఎండలో కూర్చోండి.

శరీరానికి ప్రోటీన్ అవసరం అయినప్పటికీ, మీరు ఎక్కువగా మాంసం తినకూడదు. మాంసంలో కొలెస్ట్రాల్, అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి గుండె జబ్బులను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన మాంసం లేదా ఆహారాలు కూడా కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి వీటిని తినడం మానుకోండి. ఒత్తిడి మీ జీవితాన్ని చెడుగా ప్రభావితం చేస్తుంది. దీని వెనుక అనేక కారణాలు ఉండవచ్చు, వాటిలో పని ఒత్తిడి, కుటుంబం, ఆర్థిక పరిమితులు, ఉద్యోగం పోతుందనే ఆందోళన, మంచి ఉద్యోగం రాలేదనే బాధ ఇలా చాలా కారణాలు ఉంటాయి. కానీ, మీరు ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకోవడానికి ప్రయత్నించడం మంచిది. దీని కోసం ధ్యానం చేయండి, అది మనసుకు ప్రశాంతతను ఇస్తుంది.



# కింగ్ నాగ్ కొత్త దారి ఎంచుకున్నట్టేనా?

అవి ఒకటి 'కుబేర', రెండు 'కూలీ'. 'కుబేర'లో ధనుష్ హీరో. శేఖర్ కమ్ముల దర్శకుడు. ఈ సినిమాని శేఖర్ కమ్ముల కోసం అంగీకరించారు. కింగ్ నాగార్జున..టాలీవుడ్ ఇండస్ట్రీలో సరికొత్త ప్రయోగాలకు నాంది పలికిన పేరిది. కొత్త తరహా సినిమాలు చేయడంలోనూ, కొత్త దర్శకులను ఇండస్ట్రీకి పరిచయం చేసయడంలోనూ ఎప్పుడూ ముందుంటారు నాగార్జున. 'ఊపిరి' కొత్త ప్రయాణం ప్రారంభించిన కింగ్ నాగ్ దాన్ని మధ్యలోనే ఆపేసి మళ్లీ సోలో హీరో సినిమాలు చేశారు. రామ్ గోపాల్ వర్మను నమ్మి చేసిన 'ఆఫీసర్' అట్టర్ ఫ్లాప్ కావడంతో హీరోగా నాగార్జున డౌన్ ఫాల్ మొదలైంది. మళ్లీ నిలబడ్డానికి కల్యాణ్ కృష్ణ చేసిన 'బంగార్రాజు'ను నమ్ముకోవాల్సి వచ్చింది. ఆ తరువాత చేసిన రెండు సినిమాలు కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోవడంతో కింగ్ పరిస్థితి మళ్లీ మొదటి కొచ్చింది. ప్రవీణ్ సత్తారుతో చేసిన 'ది ఘోస్ట్', డ్యాన్స్ మాస్టర్ విజయ్ బెన్నీని డైరెక్టర్‌గా పరిచయం చేస్తూ చేసిన మలయాళ రీమేక్ మూవీ 'నా సామిరంగ' కూడా పెద్దగా ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. దీంతో మళ్లీ ట్రాక్ మార్చిన నాగార్జున కథను మలుపు తిప్పే కీలక పాత్రలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మొదలు పెట్టారు. అలా నాగార్జున ఇప్పుడు రెండు క్రేజీ ప్రాజెక్టులు చేస్తున్నారు. 'కుబేర'లో ధనుష్ హీరో. శేఖర్ కమ్ముల దర్శకుడు. ఈ సినిమాని శేఖర్ కమ్ముల కోసం అంగీకరించారు. తనతో ఉన్న సాన్నిహిత్యం, తన ఏకింగ్ స్టైల్ నచ్చడం వల్లే ఈ మూవీలో నటించడానికి ముందుకొచ్చారు నాగ్. ఈ మూవీ జూన్ 20న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ కాబోతోంది. ఇందులో నాగ్ కోటీశ్వరుడిగా కనిపించనున్నారు. ఓ బిచ్చగాడికి, ధనవంతుడికి మధ్య సాగే సమరం నేపథ్యంలో ఈ సినిమా ఉండనుందని ఇన్ సైడ్ టాక్. ఈ మూవీ తరువాత నాగ్ కీలక పాత్రలో నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'కూలీ'. ఇందులో సూపర్ స్టార్ రజనీకాంత్ హీరో. లోకేష్ కనగరాజ్ దర్శకుడు. ఈ ప్రాజెక్టని నాగ్ అంగీకరించడానికి ప్రధాన కారణం. రజనీ, అండ్ క్యారెక్టర్ నచ్చి. ఇందులో నాగ్‌లోకేష్ కనగరాజ్ స్టైలిష్‌గా ప్రజెంట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ అక్కినేని అభిమానుల్ని ఖుషీ చేసింది. భారీ తారగణం నటిస్తున్న ఈ మూవీని ఆగస్టు 14న పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేయబోతున్నారు. ఫ్యాన్స్ ఈ రెండు క్రేజీ ప్రాజెక్టల తరువాత నాగార్జున తన 100వ సినిమాకు శ్రీకారం చుట్టబోతున్నారు. దీనికి తమిళ దర్శకుడు పా. కార్తిక్ దర్శకత్వం వహించనున్నాడని, దీనికి 'కింగ్ 100' అనే టైటిల్‌ని కూడా పరిశీలిస్తున్నారని ఇన్ సైడ్ టాక్. ఈ విషయం పక్కన పెడితే కింగ్ తన 100వ సినిమా తరువాత మళ్లీ కొత్తదారిలోనే వరుస క్రేజీ ప్రాజెక్టులు చేస్తారా? లేక సోలో హీరో సినిమాలకే ప్రాధాన్యత నిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

# నేషనల్ క్రష్.. ఫ్లవర్ కంటే సుకుమారంగా..

టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా అటు బాలీవుడ్ లో కూడా ఈ భామకు అవకాశాలు పెరుగుతూ ఉన్నాయి ప్రతి ఏడది మినిమమ్ సాలిడ్ సక్సెస్ అందుకుంటూ కెరీర్ గ్రోత్ పెంచుకుంటున్న రష్మిక మందన్న సోషల్ మీడియాలో కూడా తన గ్లామర్ తో ఎప్పటికప్పుడు హైలెట్ గా నిలుస్తూనే ఉంటుంది. అమ్మడు గత ఏడాది యానిమల్ సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక సినిమా తేడా కొట్టినా మళ్ళీ వెంటనే బౌన్స్ ప్యాక్ అయ్యేలా ప్లాన్ చేసుకుంటోంది. టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా అటు బాలీవుడ్ లో కూడా ఈ భామకు అవకాశాలు పెరుగుతూ ఉన్నాయి. ఇక వరల్డ్ వైడ్ గా ఈ బ్యూటీకి ఫ్యాన్స్ ఉన్నారు అని ఆమె సోషల్ మీడియా ఫాలోయింగ్ చూస్తేనే అర్థమవుతుంది. ఇక రీసెంట్ గా ఈ బ్యూటీ లైఫ్ స్టైల్ ఏషియా మ్యాగజైన్ ను ఇచ్చిన ఫోటోషూట్ లో చాలా సుకుమారంగా కనిపించింది. చిన్న గౌనులో అమ్మడు ఒక అందమైన ఫ్లవర్ తరహాలో స్టిల్ ఇచ్చింది అంటూ ఆమె ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. అదిరిపోలా రష్మిక మందన్న వెస్ట్రన్ ఆస్ట్రేలియా వండర్స్ ను ఎక్స్ ప్లోర్ చేస్తోంది అంటూ ఆ మ్యాగజైన్లో ఒక అందమైన క్యాప్షన్ కూడా ఉంది. రష్మిక ఎలాంటి స్టిల్ ఇచ్చిన కూడా అందులో ఆకట్టుకునే హావభావం ఉంటుంది అని మరోసారి రుజువయింది. ఇక ఈ బ్యూటీ తన స్లీవ్ లెస్ అందాలతో కూడా అబ్బాయిలను మతిపోగొట్టేసింది అని చెప్పవచ్చు. ఇక రష్మిక మందన సినిమాల విషయానికి వస్తే అమ్మడు యానిమల్ సినిమా తర్వాత మరింత బిజీగా మారిపోయింది. ఇప్పుడు ఆమెకు సౌత్ ఇండస్ట్రీలోనే కాకుండా బాలీవుడ్ లో కూడా చాలా అవకాశాలు వస్తూ ఉన్నాయి.




# హాలీవుడ్ వెళ్లగానే బాలీవుడ్ చేదైందా..?

మనం చేసే పని ఏదైనా సరే ప్రమోషన్ కోసం ప్రాకులాడుతుంటాం. అది సినీ పరిశ్రమలో కూడా ఉంటుంది మనం చేసే పని ఏదైనా సరే ప్రమోషన్ కోసం ప్రాకులాడుతుంటాం. అది సినీ పరిశ్రమలో కూడా ఉంటుంది. మొదట కొందరు అవకాశం వస్తే చాలనుకుంటారు.. ఆ తర్వాత స్టార్ రేంజ్ కావాలని చూస్తారు. అది వచ్చాక వారి క్రేజ్ కు తగినట్టుగా డిమాండ్ చేయాలని భావిస్తారు. అది కూడా వస్తున్న టైం లో ఇక్కడ కాదు నెక్స్ట్ లెవెల్ ఇమేజ్ కోసం వేరే భాషకు వెళ్లాలని చూస్తారు. సౌత్ భామలందరు ఇక్కడ ఎంత స్టార్ డం వచ్చినా సరే బాలీవుడ్ ఛాన్స్ రావాలని అక్కడ రాణించాలని చూస్తుంటారు. అందుకే సౌత్ లో స్టార్ క్రేజ్ రాగానే చిన్నగా బాలీవుడ్ కి జంప్ అవుతుంటారు. అదిరిపోలా అయితే బాలీవుడ్ భామలు మాత్రం అక్కడ స్టార్ క్రేజ్ తెచ్చుకుని హాలీవుడ్ కి ప్రమోట్ అవ్వాలని చూస్తారు. అయితే హాలీవుడ్ ఛాన్స్ అంటే అది అందరి వల్లా కాదు. కానీ బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కొందరు అక్కడ కూడా సత్తా చాటుతున్నారు. అలాంటి వారిలో ప్రియాంక చోప్రా ఒకరు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంకా చోప్రా హాలీవుడ్ లో క్వాంటికో వెబ్ సీరీస్ తో హాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. ఆ సీరీస్ అక్కడ హిట్ అవ్వడంతో అక్కడ వరుస ఛాన్సులు అందుకుంది. హాలీవుడ్ లో దూసుకెళ్తున్న ప్రియాంకకు బాలీవుడ్ నుంచి ఆఫర్లు వచ్చినా సరే ఆమె నో చెప్పింది. తనకు స్టార్ డం తెచ్చిన బాలీవుడ్ ను కూడా ప్రియాంక లైట్ తీసుకుంది. ఈ క్రమంలో బాలీవుడ్ లో కొన్ని సినిమాలు కమిట్మెంట్ ఇచ్చి కూడా చివరి నిమిషం హ్యాండ్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయట. ఆ విషయాన్నే ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ రీసెంట్ గా చెప్పుకొచ్చారు. బోనీ కపూర్ నిర్మాణంలో సర్దార్ నీ సినిమాకు ప్రియాంక సైన్ చేసిందట.

దిల్జిత్ హీరోగా ప్రియాంక హీరోయిన్ గా ఆ సినిమా ప్లాన్ చేయగా ముందు ఓకే చెప్పిన ప్రియాంక ఆ తర్వాత కాదన్నది ఆమె నో చెప్పడంతో ఆ ప్రాజెక్ట్ ని పక్కన పెట్టాట్టాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు బోనీ కపూర్. క్వాంటికో సిరీస్ తర్వాత తనకు ఇచ్చిన కమిట్మెంట్ ప్రకారం సినిమా చేయాలని కాకపోతే ఆ టైం లో కొంత టైం కావాలని కోరిక ప్రియాంకకు అడిగినంత టైం ఇచ్చినా ఆమె నెక్స్ట్ క్వాంటికో 2 చేసింది కానీ తన సినిమా చేయలేదని అన్నారు బోనీ కపూర్. ప్రియాంక రాకపోవడంతో ఆ సినిమా ఆపేశానని చెప్పారు బోనీ కపూర్. అదే కాదు ఆ తర్వాత ప్రియాంక ఏ బాలీవుడ్ సినిమా చేయలేదు. హాలీవుడ్ లో తనకు ఏర్పడిన క్రేజ్ తో అక్కడే వరుస ప్రాజెక్ట్ లు చేస్తుంది అమ్మడు. బాలీవుడ్ నుంచి ఎంత పెద్ద ఆఫర్ వచ్చినా లైట్ తీసుకుంటుంది అమ్మడు. హాలీవుడ్ వెళ్లగానే తనకు ఇంత క్రేజ్ తెచ్చిన బాలీవుడ్ చేదైందా అంటూ ఆమెపై ఆడియన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# అనసూయ గ్లామర్ ట్రీట్..


## నెవ్వర్ బిఫోర్ స్టిల్!

హాట్ అండ్ బోల్డ్ యాంకర్ అనగానే ముందుగా వినిపించే పేరు అనసూయ. ఈ బ్యూటీకి పరిచయం అవసరం లేదు. బుల్లితెరకు అందాన్ని తీసుకువచ్చింది. అనసూయకి ముందు కూడా చాలా మంది యాంకర్లు ఉన్నారు. కానీ యాంకరింగ్ కి గ్లామర్ సొగసులు అద్దింది మాత్రం అనసూయ అని నిర్మోహమాటంగా చెప్పొచ్చు.యాంకరింగ్ తో తన కెరీర్ ని మొదలుపెట్టిన ఆమె ఇప్పుడు వెండి తెరపై అవకాశాలను అందుకుంటూ ముందుకు దూసుకుపోతోంది.కాగా అనసూయ సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ చురుకుగా ఉంటుంది. ముఖ్యంగా ట్రెండీ దుస్తుల్లో మెరుస్తూ ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తూ ఉంటుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో గ్లామర్ ఒలకపోయడానికి ఎప్పుడూ వెనకాడదు.అందుకే తాజాగా మరోసారి తనలోని గ్లామర్ డాల్ ని బయటకు తీసింది. ఈ సారి క్లీవేజ్ షో తోపాటు థైస్ షో కూడా చేస్తూ అలరించింది. బ్లాక్ కలర్ లో మరింత అందంగా మెరుస్తోంది. అయితే ఈ డ్రెస్ లో ఆమె బ్రా ధరించకపోవడం విశేషం. ఇక థైస్ దగ్గర కూడా నెట్టెడ్ లాంటి ప్యాంట్ ధరించింది. అందులో ఆమె స్కిన్ క్లియర్ గా కనపడుతుండటం విశేషం.అనసూయ పిక్స్ చూసిన ఫ్యాన్స్ నెటిజన్లు ఫిదా అవుతున్నారు. లైక్స్ కామెంట్లతో వైరల్ చేస్తున్నారు. ఆమె అందాన్ని ఫ్యాషన్ సెన్స్ ను పొగుడుతూ ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇదిలా ఉండగా అనసూయ ఎప్పుడూ తన ఫోటోలను మాత్రమే కాదు తన ఫ్యామిలీ ఫోటోలను కూడా షేర్ చేస్తూ ఉంటుంది.ఇటీవల ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కి వెళ్లిన ఫోటోలను కూడా ఆమె షేర్ చేశారు. ఆ సమయంలో ఆమె బికినీ ట్రీట్ కూడా ఇవ్వడం విశేషం. అనసూయను పొగిడేవారు ఎంత మంది ఉన్నారో విమర్శించే వారు కూడా అంతే ఉంటారు. అయితే ఎవరు ఎంతలా విమర్శించినా ఆమె మాత్రం తన పని తాను చేసుకుంటూ ముందుకు దూసుకుపోతోంది.ఇదిలా ఉండగా ప్రస్తుతం అనసూయ పుష్ప2 లో నటిస్తున్నారు. మొదటి భాగంలోనూ ఆమె కీలక పాత్ర పోషించారు. ఇక ఆమె నటించిన విమానం సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీలో అనసూయ నటనకు ప్రశంసలు దక్కాయి.



# సూపర్ క్యూట్ సెల్ఫీ తో హాట్ బ్యూటీ షో

బోణీ సినిమా తో తెలుగు లో సినీ ప్రస్థానం మొదలు పెట్టిన ముద్దుగుమ్మ కృతి కర్బంద. ఈ అమ్మడు కెరీర్ ఆరంభించి చాలా సంవత్సరాలు అవుతున్నా కూడా అడపా దడపా ఆఫర్లు అయితే వస్తూనే ఉన్నాయి. తెలుగు లో ఆ మధ్య రామ్ చరణ్ కి సోదరి గా బ్రూస్ లీ లో కూడా నటించింది. ఆ సినిమా టాలీవుడ్ లో ఈ అమ్మడికి ఆఫర్లు తెచ్చి పెట్టలేక పోయింది.టాలీవుడ్ లో కాకుంటే కోలీవుడ్ లో అక్కడ కాకుంటే బాలీవుడ్ లో... ఎక్కడో ఒక చోట సినిమా ఛాన్స్ లు దక్కించుకుంటూనే ఉంది. హీరోయిన్ గా బాలీవుడ్ లో ఈ మధ్య మంచి ఆఫర్లు దక్కించుకుంది. బాలీవుడ్ లో కెరీర్ ను కొనసాగించేందుకు గాను తన హాట్ ఫోటో లను షేర్ చేసింది. తెగ ఫోటోలు మరియు వీడియోలు షేర్ చేస్తున్న ఈ అమ్మడి అందాల ఆరబోత మరోసారి వైరల్ అవుతోంది.ఆ మధ్య నడుము నాభి అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షో తో మతి పోగొట్టిన కర్బంద తాజాగా ఇలా నడుము అందంను తన సెల్ఫీ లో బంధించి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ రేంజ్ లో అందాల విందు చేసిన కృతి కర్బంద ఫోటోలు షేర్ చేస్తున్న నేపథ్యం లో బాలీవుడ్ లో మరిన్ని ఆఫర్లు దక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.సోషల్ మీడియా లో ఈ అమ్మడి ఫోటోల కు మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో మరో అయిదు ఆరు సంవత్సరాల పాటు ఏదో ఒక భాష లో వరుసగా సినిమా ఛాన్స్ లు దక్కించుకునే అవకాశం ఉందని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా.. వయసు పెరుగుతూ ఉన్నా కూడా కృతి కర్బంద అందం మాత్రం పెరుగుతూనే ఉంది.



Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.